కర్నూలు | నంద్యాల
వార్త
20 ఆగస్టు 2023 ఆదివారం పేజీలు 4

హార్ట్ ఫౌండేషన్‌లో ఆర్యోగంపై ప్రతినెల అవగాహన సదస్సు

కర్నూలు అర్బన్, ఆగష్టు 19, ప్రభాతవార్తః హార్ట్ ఫౌండేషన్ నందు ఉన్నసదుపాయాలను సద్వినియోగం చేసుకొని ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలని జిల్లా కలెక్టరు డా.జి.సృజన ఆకాంక్షించారు. నగరంలోని ఏ క్యాంపు నందు ఉన్న కర్నూలు హార్ట్ ఫౌండేషన్ నందు లిఫ్ట్ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టరు భూమి పూజ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ కర్నూల హార్ట్ ఫౌండేషన్ నందు ఏర్పాటుచేసిన జిమ్ మొదటి అంతస్థులో అవగాహన తరగతులకు హాలు ఏర్పాటు, రెండవ అంతస్థులో ఉన్న యోగ సెంటర్, మూడవ అంతస్థు నందు ఇండోర్ గేమ్స్, షటిల్ కోర్టులను జిల్లా కలెక్టరు పరిశీలించి సంతృప్తి వక్తం చేశారు. ఏ జిల్లాలో లేనివిధంగా కర్నూలులో హార్ట్ ఫౌండేషన్ ఏర్పాటు చేసినందుకు స్థానిక ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉందని ఇంకా సంస్థ ద్వారా వృద్ధులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు గాను లిఫ్ట్ ఏర్పాటు చేయడానికి గాను భూమి పూజ నిర్వహించడం జరిగిందన్నారు. ఈహార్ట్‌ఫౌండేషన్ నందు ప్రతినెల మొదటి ఆదివారం వివిధ ఆరోగ్య అంశాలపై అవగాహన తరగతులు నిర్వహిస్తారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టరు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో హార్ట్‌ఫౌండేషన్ సెక్రెటరీ డా.చంద్రశేఖర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హార్టు ఫౌండేషన్‌సేవలు విస్తృతం చేయాలి
- మాజీ ఎంపీ టీజి

కర్నూలు విద్య, ఆగష్టు 19, ప్రభాతవార్త : ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచే దిశగా కర్నూలు హార్ట్ ఫౌండేషన్ సేవలు విస్తృతం చేయాలని మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ అన్నారు. స్థానిక ఏ క్యాంపులోని హెల్త్‌క్లబ్‌లో నూతనంగా ఏర్పాటు చేయనున్న లిఫ్టుకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాల కిందట ప్రారంభించిన కర్నూలు హార్ట్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహించారన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని ఆయన తెలిపారు. హెల్త్‌క్లబ్‌లో పేద ప్రజలకు ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈకార్య క్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు డా.భవానీ ప్రసాద్, డా.వసంతకుమార్, సభ్యులు ప్రహ్లాదరావు, జగన్నాథగుప్త, పోతన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో మార్పు మొదలైంది..
- తెదేపా ఆలూరు ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ

హొళగుంద,ఆగస్టు 19,ప్రభాతవార్త : వైకాపా పాలనలో ప్రజలు విసుగెత్తిపోయారని రోజురోజుకు ప్రజల్లో మార్పు మొదలైందని ఇందుకు చిన్నహ్యాట పంచాయతీ పరిధిలోని బొమ్మగుండనహళ్లి గ్రామంలో శనివారం జరిగిన ఉప ఎన్నికనే నిదర్శనమని ఆలూరు తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ అన్నారు. బిజి హళ్లి గ్రామంలో 3వ వార్డుకు జరిగిన ఉప ఎన్నికలో తెదేపా అభ్యర్థి సిహెచ్ మంగమ్మ 9ఓట్ల మెజార్టీతో విజయం సాధించడంతో హొళగుందలోని తెదేపా కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. 2024ఎన్నికల్లో కూడా తెదేపా నాయకులు,కార్యకర్తలు కలిసికట్టుగా పని చేసి తెదేపా గెలుపుకు కృషి చేయాలన్నారు. జగన్ పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారని ఇందుకు రాష్ట్రం మొత్తం జరిగిన ఉప ఎన్నికలే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వినర్ తిప్పయ్య, ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి ఆదాం,వందవాగిలి శేషప్ప,నబీరసూల్,సలీం,ఐటిడిపి నాయకులు హనుమంతు,బికె వీరేష్,శేఖర్,సాయిభేష్,మోయిన్, మల్లప్ప,యువ నాయకులు మంజునాథ్‌గౌడ్,కాకి సీతయ్య,గొల్ల తిమ్మారెడ్డి,తుంబళం గాదిలింగ,మల్లి,షమీవుల్లా,అబీబుల్లా తదితరులు పాల్గొన్నారు.

కోవెలకుంట్లలో డెంగ్యూ కేసు

కోవెలకుంట్ల,ఆగస్టు 19,ప్రభాతవార్త

మండల కేంద్రమై కోవెలకుంట్ల పట్టణంలోని శ్రీరామ నగరులో డెంగ్యూ కేసు నమోదు అయినట్లు అదికారులు చెప్పారు.కోవెలకుంట్ల మేజరు పంచాయితీలోని శ్రీరామనగరు(దాసరివీది) నివాసముంటున్న సాలమ్మ (37) అనే మహిళల కొన్ని రోజులుగా జ్వరముతో బాధపడుతూ అసుపత్రికి వెళ్లారు స్థానికంగా డాక్టర్లకు చూపించడము జరిగింది.అనంత ఎంతకు తగ్గక పోవడముతో నంద్యాలోని ఉదయానంద అసుపత్రిలో చేరారు అక్కడ నుండి తిరిగి ప్రభుత్వం అసుపత్రికివెల్లగా అక్కడ అమెకు డెంగ్యూలక్షణాలు ఉన్నట్లు నిర్ధరించారు. ప్రస్తుతము ఈమె కర్నూలో చికిత్స పొందుతునట్లు సమాచారము.అయితే విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వవైద్యులు అలాగే మలేరియా డాక్టర్లు, పంచియితీ సిబ్బంది హుటా హుటిన శ్రీరామనగరు చేరుకుని అక్కడ పరిస్థితులను గమనించి నగరుకు చేరరుకుని పరిస్థితిని సమీక్షించారు.

ఈ నెల 25 నుండి ఎస్సై అభ్యర్థులకు
దేహ ధారుడ్య పరీక్షలు
కర్నూలు ఏపీఎస్పీ 2వ బెటాలియన్‌లో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్

కర్నూలు, ఆగస్టు 19, ప్రభాతవార్త : పోలీసు నియామక పక్రియలో భాగంగా రాయలసీమ జోన్‌కు సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 25 నుండి దేహదారుడ్య పరీక్షలు జరగనున్నాయి. ఈ సంధర్భంగా శనివారం కర్నూలు ఏపీఎస్పీ 2వ బెటాలియన్ లో జిల్లా ఎస్పీ ఏర్పాట్లను ఆరా తీసి, పరిశీలన చేశారు.

శ్రీగుంటి రంగా..చల్లంగా చూడవయ్యా..!

ఎమ్మిగనూరు క్రైం, ఆగష్టు 19 ప్రభాతవార్త: ఎమ్మిగనూరు పట్టణంలోని వెంకటాపురం కాలనీ యందు వెలసిన శ్రీగుంటిరంగ స్వామి విగ్రహానికి ఆలయ అర్చకులు శ్రీగుంటి రంగ స్వామి గ్రామ ప్రజలను చల్లంగా చూడవయ్యా..! అంటూ జలాభిషేకం నిర్వహించారు. పూరాతన కాలం నుంచి వస్తున్న ఆనవాయితీ ప్రకారం ప్రతి ఏటా శ్రావణ మాసం మొదటి శనివారం ఆర్ధరాత్రి సమయంలో తుంగభద్ర నదికి పాదయాత్రగా వందల సవఖ్యలో భక్తులు బయలుదేరి తెల్లవారు జామున నది దగ్గర పూజలు నిర్వహించి జలాన్ని తీసుకురావడం జరుగుతుంది. తిరిగి ఉదయం 12 గంటల సమయానికి తిరిగి స్వంత గ్రామానికి చేరుకొని శ్రీగుంటి రంగ స్వామి దేవాలయం చుట్టూ ప్రదీక్షణలు చేసి స్వామి వారికి జలాభిషేకం నిర్వహించడం ప్రతి ఏటా వస్తున్న ఆనవాయితీ. ప్రదీక్షణలు చేసే సమయంలో చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు పోర్లు దండాలు చేస్తూ నేలపై పడుకొవడం.. వారిపై భక్తులు దాటుకుంటు పోవడం వల్ల ఆనారోగ్య సమస్యలు ఎవైనా ఉంటే తోలిగిపోయి ఆరోగ్యంగా ఉంటారని నమ్మకం. అంతేకాకుండా ఏడాదికి ఒకసారి నదికి వెళ్లి జలాన్ని తీసుకువచ్చి కాలనీలో వెలసిన గ్రామ దేవతలకు కూడ జలాభిషేకం నిర్వహించడం జరుగుతుంది. కాలనీలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేందుకు ప్రతి ఇంటి నుంచి ఒకరిద్దరూ జలాన్ని తీసుకువచ్చేందుకు బయలుదేరడం జరుగుతుంది.

ఇలా దాదాపు వందల సంఖ్యలో కలసి భక్తులు గొవిందా..గొవిందా..అనే నామస్మరణంతో ఆర్ధరాత్రి పాదయాత్రగా వెంకటాపురం కాలనీ నుండి ముగతి, నందవరం, గంగవరం పలు గ్రామాలపై పాదయాత్రగా వెళ్లితే ఆ గ్రామాల్లో ప్రజలు వెంకటాపురం కాలనీ భక్తులు తుంగభద్ర నదికి జలాన్ని తీసుకువచ్చేందుకు వెళ్లుతున్నారని చర్చించుకొవడం విశేషం. భక్తులు తీసుకెళ్లిన ఆయుధాలకు పుష్పాలంకరణ చేసి శ్రీగుంటిరంగ స్వామి దేవాలయం చుట్టూ ప్రదీక్షణలు చేసి అనంతరం ఆయుదాలను దేవాలయంలో ఉంచి విశ్రాంతి తీసుకొవడం జరిగింది. ఈకార్యక్రమాన్ని తిలకించేందుకు కాలనీ ప్రజలే కాక చుట్టు పక్కల గ్రామల మహిళలు తిలకించేందుకు తరలిరావడంతో వెంకటాపురం కాలనీ కిక్కిరిసి పోయింది. భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని మొక్కుబడి దారులు ఏర్పాటు చేయడం జరిగింది. సాయంత్రం సమయంలో నదికి వెళ్లి తీసుకువచ్చిన జలాన్ని గ్రామాల్లో వెలసిన గ్రామ దేవతలకు జలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భజన బృందం భజన కార్యక్రమాలు చేపట్టారు. నాలుగవ శనివారం శ్రీగుంటి రంగస్వామి రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించడం జరుగుతుంది. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేలపై పడుకున్న వారిని దాటుకుంటుపోతున్న భక్తులు

- శ్రీగుంటిరంగ స్వామికి జలాభిషేకం..
- వందల సంఖ్యలో తరలివెళ్లిన భక్తులు
- గొవిందా నామస్మరణంలో మారుమోగిన వెంకటాపురం

హంద్రీ బ్రిడ్జి వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించాలి
- నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజి భరత్

కర్నూలు న్యూసిటి, ఆగష్టు 19, ప్రభాతవార్తః బుధవారపేట హంద్రీ బ్రిడ్జి వద్ద పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజి భరత్ అన్నారు. శనివారం ఆ ప్రాంతాన్ని టిడిపి నేతలతో కలిసి పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారు పడుతున్న ఇబ్బందులు తెలుసుకున్నారు.అనంతరం టిజి భరత్ మాట్లాడుతూ ఇంటివద్దసేకరిస్తున్న చెత్తను హంద్రీ బ్రిడ్జికి ఇరువైపులా వేస్తున్నారని అయితే ఇక్కడి నుంచి మాత్రం తీసుకెళ్లడంలో నిర్వక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అరకొర చెత్తను తీసుకెళ్తుండడంతో హంద్రీలో పూడికపేరుకుపోయిందన్నారు. తద్వారా హంద్రీ ఎత్తు పెరిగిందన్నారు. దీని వల్ల హంద్రీకి నీరు వస్తే ఈప్రాంతంలోకి వరద వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఈచెత్తవల్ల ప్రజలు కంపుతో వాసన అంటూ వ్యాధుల బారీన పడుతున్నారని తెలిపారు. వీధుల్లో చెత్తబాక్సులు పెట్టకపోవడం వల్ల ప్రజల్లో కాల్వల్లోనే చెత్తను వేస్తున్నారు. దీంతో కాల్వల్లో నీరు వెళ్లక చెత్తతో నిండిపోయిందన్నారు. మున్సిపల్ కమిషనరు స్పందించి వెంటనే ఈప్రాంతాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పరమేష్, షెక్‌జాకీయా అక్సారి, టిడిపి నేతలు నౌషద్, అబ్బాస్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మహానందీశ్వరుని హుండి ఆదాయం రూ.33 లక్షలు

మహానంది, ఆగష్టు 19, ప్రభాతవార్తః

ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీ కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వారి హుండి లెక్కింపు శనివారం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని స్థానిక అభిషేక మండపం నందు ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి అధ్వర్యంలో హుండి లెక్కించారు. ఉభయ దేవాలయాల హుండి ద్వారా రూ.32,33,140లు, అన్నదానం హుండి ద్వారా రూ.68,144లు, గోశాల హుండి ద్వారా రూ.20,216లు మొత్తం ఆదాయం రూ.33,21,500 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. యూఎస్ఏ 1 డాలర్ 2, యూఎస్ఏ 20 డాలర్ ఒకటి, బంగారు 47 గ్రాములు, వెండి 680 గ్రాముల వెండి వచ్చినట్లు తెలిపారు. ఈమొత్తం ఆదాయం 35 రోజుల్లో వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ శ్రీదర్‌బాబు, బాలాజీ సేవా సమితి సభ్యులు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇప్పుడు మన కర్నూలు నగరంలో లలితా జ్యుయెల్లర్స్

కర్నూలు విద్య, ఆగష్టు 19, ప్రభాతవార్తః నగరం లోని మేడం కాంపౌండ్‌లో నూతనంగా నిర్మించిన లలితా జ్యుయెల్లర్స్ షోరూం ప్రారంభోత్సవానికి లలితా జుయెల్లర్స్ అధినేత కిరణ్‌కుమార్ అధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి రాజ్యసభ మాజీ సభ్యులు టిజి వెంకటేష్, పార్ల మెంటు సభ్యులు ఎస్ సంజీవ్‌కుమార్, పాణ్యం ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఉమా మహేశ్వరమ్మ, నగర ఎమ్మెల్యే హాఫిజ్‌ఖాన్, నగర మేయర్ బి వై రామయ్య, డిప్యూటి మేయర్ సిద్దా రేణుక, వార్డు కార్పొరేటర్ విజయలక్ష్మీలు హాజర య్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి లలితా జ్యుయెల్లర్స్ నూతన షోరూంను లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీ ఎస్ సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ వ్యాపార ప్రారంభోత్సవాలకు నేను మొదటి నుండి దూరంగానే ఉంటాను కానీ లలిత జ్యుయెల్లర్స్ కిరణ్ ఒక మాములు స్థాయి నుండి 51 షోరూం లు పెట్టేస్థాయికి ఎదగడం అతని స్వయంకృషితో ఎదగడాన్ని అభినందిస్తు నేను ఈకార్యక్రమానికి పాల్గొనన్నారు. అనంతరం ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ మాట్లాడుతూ కర్నూలు నగరంలో లలితా జ్యుయెల్లర్స్ షోరూం ప్రారంభోత్సవానికి నగర ఎమ్మెలే్యగా ఆహ్వానిస్తు అదేవిధంగా కర్నూలు నరగంలో స్వర్ణకారులు ఎంతో మంది ఈ వృత్తిని నమ్ముకొని ఉన్నారని వారి అర్హతను వారి నైపుణ్యాన్ని గుర్తించి వారిని మీ షోరూంలో ఉద్యోగులుగా చేర్చుకొని వారికి న్యాయంచేయాల్సిందిగా కిరణ్‌ను కోరుతున్నామన్నారు. తనందరం పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన బంగారం, అభరణాలను వినియోగదారులకు నచ్చేవిధంగా తయారు చేస్తున్నారు. అదేవిధంగా అతితక్కువ కాలంలో లలితా జ్యుయెల్లర్స్ మంచి పేరు సంపాదించుకోవాలన్నారు. మేయర్ బి వై రామయ్య

మాట్లాడుతూ కర్నూలుకు ఎంతో మంది వ్యాపారస్థులు కర్నూలు నగరాన్ని నమ్ముకొని వచ్చి అభివృద్ధి చెందుతున్నందున ప్రముఖ వ్యాపార సంస్థలు కర్నూలు నగరానికి వస్తున్నాయని లలితా జ్యుయెల్లర్స్ కూడ అత్యధిక లాభాలు గడించి మంచి పేరు సంపాదించుకోవాలని మేయర్ బి వై రామయ్య పేర్కొన్నారు.

జగనన్న కాలనీలలో పర్యటించిన కలెక్టర్
- ఆకస్మికంగా సచివాలయాలు తనిఖీలు

నందికొట్కూరు,ఆగష్టు 19,ప్రభాతవార్త: పట్టణంలోని ఫేస్1,ఫేస్2 జగనన్న కాలనీలలో జిల్లా మనజీర్ జిలాని సామూన్ శనివారం పర్యటించారు. ఈ సంధర్భంగా ఆయన ఈ నెల 30లోగా కాలనీలో ఇళ్ళ నిర్మాణం పూర్తి చేయాలని, కావలసిన మౌళిక వసతులు అన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోనే మోడల్ కాలనిగా తీర్చిదిద్దాలని, లబ్దిదారులతో మాట్లాడి పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం పట్టణంలోని 2వ సచివాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు హాజరు శాతం, రికార్డులను, సెల్‌యాప్‌ను పరిశీలించారు. అలాగే మండల పరిధిలోని బిజినవేములలో సచివాలయాలను, నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడి బాస్కర్‌నాయుడు, డి.ఇ. వేంకటేశ్వర్లు, ఇ.ఇ. ఉమామహేశ్వర్, యం.పి.డి.ఓ. శోభారాణి, తహాసిల్దార్ పుల్లయ్యయాదవ్, ఏడిఇ శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘీక వ్యక్తులకు అకర్శితులు కాకండి
- దిశయాప్ మహిళలకు సంరక్షణ

నంద్యాల క్రైం, ఆగష్టు 19, ప్రభాతవార్తః అసాంఘీక శక్తులకు అకర్శితులు కాకుండా వాటిని ఎదుర్కొని భవిష్యత్తుకు బంగారు బాట ఏర్పరుచుకోవాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. శనివారం రెడ్‌క్రాస్ అధ్వర్యంలో వైస్ చైర్మన్ మారుతి సహకారంలో శిరివెళ్ల కస్తూరిబా స్కూల్‌లో విద్యార్థుల కోసం ఇన్‌వర్టర్స్ పంపిణి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. ముందుగా స్కూల్ అవరణలో మొక్కలు నాటారు. సెవెన్‌హిల్స్ ఆసుపత్రి గ్రూప్ అధినేత మారుతి కుమార్ విరాళంగా అందించిన ఇన్‌వర్టర్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అపత్కాల పరిస్థితుల్లో దిశయాప్ బాలికలకు కవచం లాంటిందని విద్యార్థులు బంగారు బాటకు దారి కావాలంటే ప్రణాళికమైన జాగ్రత్తలను సిద్దం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.బాలికలకు మంచి విద్యను అందించడంతో పాటు ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి పోలీస్‌శాఖ ముందు ఉంటుందని విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్, వైస్ చైర్మన్లతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు తెలకపల్లి చైతన్య, శిరివెళ్ల మండల నాయకులు యర్రగుంట్ల మద్దిలేటి, డిఎఫ్ఓ రాజునాయక్, కస్తూరిబా స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి, శిరివెళ్ళ ఎస్ ఐ సురేష్, జిల్లా చైర్మన్ దస్తగిరి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం..
:- జగనన్న పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షం :- కోగిలతోట గ్రామానికి సంక్షేమ పథకాల ద్వారా రూ.10కోట్ల58లక్షలు లబ్ది :- మంత్రి గుమ్మనూరు

ఆలూరు/హొళగుంద,ఆగస్టు 19,ప్రభాతవార్త : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం ఆలూరు నియోజకవర్గం హొళగుందలో గ్రామ సచివాలయం-3ని రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ దేశంలో ఇప్పటివరకు ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో వార్డు/గ్రామ సచివాలయ వ్యవస్థను సిఎం జగన్ తీసుకొచ్చారన్నారు. అవినీతి,వివక్షతకు తావులేకుండ పరిపాలన అన్నది ప్రజలకు చేరువ కావాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన ఉద్దేశమన్నారు. సచివాలయాల్లో దాదాపు 35ప్రభుత్వ శాఖలకు సంబంధించి 500సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. అంతకుముందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కోగిలతోట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మంత్రి గుమ్మనూరు జయరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామానికి విచ్చేసిన మంత్రి జయరాంకు వైకాపా నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు శాలువా, పూలమాలలు,బాణా సంచా పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని సందర్శించి గ్రామ సచివాలయ సేవల గురించి ఆరాతీశారు. కోగిలతోట గ్రామానికి వివిధ సంక్షేమ పథకాల ద్వారా దాదాపు రూ.10కోట్ల58లక్షలు అర్హులైన వారికి లబ్ది చేకూరిందన్నారు. గ్రామ సచివాలయ, ఎంపిపి నిధులు రూ.30లక్షల నిధులతో గ్రామంలో మౌలిక సదుపాయాలు,డ్రైనేజీ,రోడ్ల కొరకు ప్రణాళికలు సిద్దం చేయాలని ఆయా శాఖల అధికారులకు ఆదేశించారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో 32గొర్రెలు మృతి
:- గొర్రెల కాపరికి రూ.4లక్షలకు పైగా నష్టం

దేవనకొండ,ఆగస్టు 18,ప్రభాతవార్త : మండల పరిధిలోని పల్లెదొడ్డి గ్రామానికి చెందిన వడ్డే లింగన్న అనే గొర్రెల కాపరికి దాదాపు 250కిపైగా గొర్రెలు ఉన్నాయి. రోజు మాదిరిగానే వడ్డే లింగన్న గొర్రెల కాపరి కుమారుడు వడ్డే నాగేష్ గొర్రెలను మేపడానికి వెళ్లగా గద్దెరాళ్ల గ్రామ సమీపంలోని హంద్రీనీవా కాలువ పక్కన పొలాలకు సంబంధించిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర గొర్రెల మంద మేస్తుండగా ఒక గొర్రెకు స్టేవైరు తగిలి మెయిన్ వైరుకు తగలడంతో స్టే కరెంట్ షాక్ రావడంతో 31గొర్రెలు,1మేక అక్కడికక్కడే మృతిచెందాయి. కొన్ని గొర్రెలు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు కాలి బూడిదయ్యాయి. ఒక్కసారిగా 32గొర్రెలు మృతిచెందడంతో సుమారుగా రూ.4లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు గొర్రెల కాపరి తెలిపారు. ఒక్కసారిగా 32గొర్రెలు చనిపోవడంతో గొర్రెల కాపరి లబోదిబోమన్నాడు. ఈ చుట్టుపక్కల ప్రాంతంలో పెద్దమొత్తంలో విద్యుత్ షాక్ వల్ల

ఇన్ని గొర్రెలు ఎప్పుడు చనిపోలేదని గొర్రెల కాపర్లు తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న విద్యుత్ అధికారులు సంఘటన స్థలానికి వెళ్లి గొర్రెల కాపరితో మాట్లాడి తగు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. పశు వైద్యాధికారి వెంకటేష్ జరిగిన తీరును పరిశీలించి విద్యుత్ షాక్‌తో మరణించిన గొర్రెలకు పోస్టుమార్టం నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న దేవనకొండ జడ్‌పిటిసి కిట్టు,ఎంపిపి భర్త లుముంబా,పల్లెదొడ్డి గ్రామ సర్పంచ్ తండ్రి చంద్రన్న,వెలమకూరు రామచంద్ర,పి కోటకొండ మీనిగ కృష్ణలు గొర్రెలకాపరి లింగన్నను కలిసి భరోసా కల్పించి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గొర్రెలు మృతిచెందడంతో గొర్రెల కాపరి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

వైఎస్సార్ బీమా పేద ప్రజలకు వరంలాంటిది

బనగానపల్లె,ఆగస్టు19,ప్రభాతవార్త: వైఎస్సార్ బీమా పేద ప్రజలకు వరంలాంటిందని యాగంటి పల్లె వైసీపీ నాయకుడు బండి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మండలంలోని యాగంటిపల్లె గ్రామంలో అదే గ్రామానికి చెందిన వెంగన్నగారి నాగలక్ష్మి భర్త రమణ గత ఆరునెలల క్రితం మృతి చెందడంతో ఇంటి పెద్ద కోల్పోవడంతో వైఎస్సార్ బీమా రూ.లక్ష నగదును శనివారం యాగంటిపల్లె సచివాలయంలో గ్రామ వైసీపీ నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి చేతుల మీదుగా నాగలక్ష్మికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మృతుడి భార్య నాగలక్ష్మి మాట్లాడుతూ నాకు వైఎస్సార్ బీమా అందజేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి, యాగంటిపల్లె వైసీపీ

నాయకులు బండి బ్రహ్మానందరెడ్డిలకు ఎల్లవేళలా తమ కుటుంబం రుణపడి ఉంటామని ఆయన తెలిపారు. అలాగే బండి బ్రహ్మానందరెడ్డి మాట్లాడు తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆపదలో ఉన్న పేదప్రజలను ఆదుకుంటున్నారని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని రాబోయే కాలంలో ఇవే పథకాలు అమలు కావాలంటే వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాలన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని దీనికి మనందరం కృషి చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ స్వర్ణలత, వైసీపీ నాయకులు శివ ప్రసాద్‌రెడ్డి, యామ సుధాకర్‌రెడ్డి, చంద్రకళాధర్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 25 నుండి ఎస్సై అభ్యర్థులకు
దేహ ధారుడ్య పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి) పోలీసు అధికారులకు పలు సూచనలు చేసి దిశా నిర్దేశం చేశారు. దేహ దారుఢ్య పరీక్షల దగ్గర ఏలాంటి పొరపాట్లకు తావు లేకుండా సాంకేతిక పరిజ్ఞానంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. దేహాదారుడ్యు పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు వెరిఫికేషన్ కోసం ఒరిజినల్ ధువపత్రాలతో హాజరు కావాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి. సర్కార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ జి.నాగబాబు, డిస్పీలు విజయ శేఖర్, యుగంధర్ బాబు, కృష్ణమోహన్, రవికిరణ్, డిపిఓ ఏవో సురేష్ బాబు, సిఐలు, ఆర్ ఐలు ఉన్నారు.

గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం..

(మొదటి పేజీ తరువాయి) జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 800మంది లబ్దిపొందారన్నారు. అలాగే గ్రామంలో ఆర్‌బికె ద్వారా రైతులకు రూ.4కోట్ల53లక్షలు లబ్దిదారులకు జగనన్న ప్రభుత్వం మేలు చేసిందన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికి చేరాలన్నదే గడప గడపకు మనప్రభుత్వం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. గ్రామంలో సంక్షేమ పథకాలు అందలేదని ఎవ్వరు కూడా భాదపడకూడదని ఇంకా ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకుంటే వాలంటరీ ద్వారా లబ్దిపొందాలన్నారు. ప్రతి పేదవాడి మొహంలో చిరునవ్వు చూడాలన్నదే సిఎం జగనన్న లక్ష్యమన్నారు. గ్రామస్తులు సచివాలయ వ్యవస్థను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరుడు, ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ,సర్పంచ్ తనయుడు నాగప్ప, మాజీ సర్పంచ్ వెంకటేష్, హోళగుంద సర్పంచ్ చలవాది రంగమ్మ, ఎంపిపి నూర్జహాన్ తనయుడు ఈసా, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప, హోళగుంద మండల కన్వినర్ షపీవుల్లా, సింగిల్‌విండో మేలిగిరి మల్లికార్జున, వైస్ ఎంపిపి భర్త హనుమప్ప, వైస్ ఎంపిపి తనయుడు కెంచప్ప, మేలిగిరి, బీరప్ప, అయ్యాళి, తోక వెంకటేష్, ఎల్లార్తి యువ నాయకులు దర్గన్న, సచివాలయ సిబ్బంది రాజకుమార్, పవిత్ర, లక్ష్మిదుర్గ, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మానందాచారికి పర్యావరణ మిత్ర స్ఫూర్తి పురస్కారం

బనగానపల్లెరూరల్,ఆగస్టు19,ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలో గల స్తానిక రామాలయం నందు శ్రీరామ భక్తమండలి అధ్యక్షులు కె.ఇ.వెంకటసుబ్బయ్య గౌడ్ ఆధ్వర్యంలో శనివారం గ్రామానికి చెందిన జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జేఎస్ఎస్ బ్రహ్మానందచారికి పర్యావరణ మిత్ర స్ఫూర్తి పురస్కారం అందించడం జరిగింది. అనంతరం అభినందన సభ మరియు పర్యావరణ పరిరక్షణ పై సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా బ్రహ్మానందాచారిని శ్రీరామ భక్తమండలి సభ్యులు పూలమాలలతో శాలువకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బ్రహ్మానందాచారి మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు జాబిల్లి చాంద్‌బాషా పర్యావరణ మిత్ర స్ఫూర్తి పురస్కారం నాకు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అదే విధంగా శ్రీరామ భక్త మండలి సభ్యులు సన్మానించినందుం పై హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బనగానపల్లె పాత్రికేయులకు, నాకు సహకరించిన వారికి అందరికి పేరు పేరునా బ్రహ్మానందాచారి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రతిఒక్కరు కూడా పర్యావరణ పరిరక్షణ కొరకు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని, ఒక్కొక్కరు పది చెట్లనైనా నాటాలని బ్రహ్మానందాచారి కోరారు. ఈ కార్యక్రమంలో రాజు, సాలయ్య మరియు భక్త బృందం పాల్గొన్నారు.

పాడి రైతులకు రాయితీ చెక్కుల పంపిణీ

బనగానపల్లెరూరల్,ఆగస్టు19,ప్రభాతవార్త: కర్నూలు మిల్క్ యూనియన్(విజయడైరీ)విజయ పాడిరైతులకు ప్రవేశపెట్టిన పాడిగేదేల కొనుగోలు పై 20శాతం రాయితీ చెక్కులను బనగానపల్లె యూనిట్ పరిధిలోని బీరవోలు గ్రామంలో బీరవోలు మహిళా సొసైటీ సభ్యులైన ఇద్దరు పాడిరైతులకు రూ.33,800లు విలువగల చెక్కులను బనగానపల్లె యూనిట్ విజయడైరీ మేనేజర్ పి.వి.మధుసూదనబాబు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా విజయడైరీ పథకాల గురించి, వాటి ప్రయోజనాల గురించి మేనేజర్ మధుసూదన్‌బాబు పాడిరైతులకు వివరించారు. అదే విధంగా పాలు విజయడైరీకి మాత్రమే పోసి తద్వారా మంచి లాభాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీరవోలు మహిళా సొసైటీ అధ్యక్షురాలు ఎం.గిరిదేవి మరియు పాడిరైతులు పాల్గొన్నారు.

యల్.నగరంలో వైకాపా మద్దతుదారుడు 108 ఓట్లతో విజయం

వెల్దుర్తి,ఆగస్టు19,ప్రభాతవార్త : మండలంలోని లక్ష్మీనగరం గ్రామపంచాయతీలో రెండో వార్డుకు శనివారం జరిగిన ఉపఎన్నికల్లో వైకాపా మద్దతుదారుడు నక్కలోకేష్ తెదేపా మద్దతుదారుడైన శీనునాయక్‌పై 108 ఓట్ల మెజారిటీతో విజయం సాధించాడు. మొత్తం 244 ఓట్లు ఉండగా వీటిలో 197 ఓట్లు పోల్ అయ్యాయి. తెదేపా మద్దతుదారుడికి 42 ఓట్లు రాగా వైకాపా మద్దతుదారుడికి 150 ఓట్లు వచ్చాయి. నోటాకు 1, చెల్లనివి 04 ఓట్లు ఉన్నాయన్నారు. గెలుపొందిన నక్కలోకేష్‌కు ఆర్ఓ అక్బర్‌బాష డిక్లరేషన్‌ను అందించారు. దీంతో గెలుపొందిన నక్కలోకేష్ గ్రామ వైకాపా నాయకులు సమీర్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో వైకాపా శ్రేణులు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

శిరివెళ్ల, ఆగష్టు 19, ప్రభాతవార్తః మండలంలోని యర్రగుంట్ల 8వ వార్డుకు, వనికెనిదిన్నె 5వ వార్డుకు ఉప ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగినట్లు ఎన్నికల అధికారి కెవి సుబ్రమణ్యం తెలియజేశారు. యర్రగుంట్ల 8వ వార్డుకు వైసీపీ అభ్యర్థి గుత్తి బాలరంగయ్య 53 ఓట్లతో గెలుపొందారు. అలాగే వనికెనిదిన్నె 5వ వార్డు ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి జిలకర సుశీల 27 ఓట్లతో గెలిచారని ఆయన తెలిపారు. ఈఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

వరుణదేవుడి కరుణ కోసం రంగనాథుడికి ప్రత్యేక పూజలు

బేతంచెర్ల,ఆగస్టు19,ప్రభాతవార్త: వర్షాకాలం ప్రారంభమై నెలలు గడుస్తున్నా అరకొర వర్షాలతోనే పంట సాగుచేసిన రైతులు ఎండుతున్న పంటలకు వర్షాలులేక అల్లాడుతూ మండల పరిధిలోని తవిసికొండ గ్రామస్తులు శనివారం పాలుట్ల రంగస్వామికి వరుణదేవుడి కరుణ కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, రైతులు కావిడిల్లో స్వామివారికి ప్రత్యేక నైవేద్యాలను తీసుకుని వెళ్లడం జరిగింది. సాంప్రదాయం ప్రకారం స్వామివారి పూజ కోసం తీసుకువెళ్లే సామాగ్రితో వాసుదేవుడిగా భావించే గాడిదను తీసుకుని వెళ్లడం జరిగింది. అనంతరం శాస్త్రోక్తంగా స్వామివారికి పూజలు నిర్వహించారు.

సలహాలు పాటిస్తే మంచి దిగుబడులు

హాలహర్వి,ఆగస్టు 19,ప్రభాతవార్త : పంటల సాగులో రైతుల సలహాలు, సూచనలు పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని ఏఓ శివశంకర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని గూళ్యం, సిద్దాపురం గ్రామాలలోని పత్తి, కంది, మిరప తదితర పంటల సాగుపై ఈక్రాప్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ, పత్తి, కంది, మిరప పంటల సాగుకు ముందు విత్తనశుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. రసాయనిక మందుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడాలని సూచించారు. అంతేకాకుండ రైతులు ఖరీఫ్, రబీసీజన్‌లో సాగు చేసిన పంటలను ఈక్రాప్ యాప్‌లో నమోదు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం రైతులకు అందించే రాయితీల పంటల భీమా అందాలంటే రైతులు తప్పనిసరిగా సాగుచేసిన పంటలను ఈక్రాప్ యాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. మండలంలో ఖరీఫ్‌లో 8వేల హెక్టార్లలో పత్తి, వేరుశనగ, మిరప తదితర పంటలు సాగు చేసినట్లు ఆయన తెలిపారు. ఈక్రాప్ నమోదు కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే రైతులు ఉద్యాన పంటలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. ఉద్యాన పంటలు సాగు చేయడం వల్ల వ్యవసాయ ఖర్చులు తగ్గడమే కాకుండ అధిక దిగుబడులు సాధిస్తామని ఆయన తెలిపారు. ఉద్యాన పంటలు సాగు చేసుకునే రైతులకు ప్రభుత్వమే రాయితీ కింద విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు మనోజ్, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టేకేను పరిశీలించిన జిల్లా అధికారులు

శిరివెళ్ల, ఆగష్టు 19, ప్రభాతవార్తః మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రాన్ని జిల్లావ్యవసాయ అధికారి మోహన్‌రావు శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఖాదర బాదర గ్రామంలో జిలుగ వేసిన పంటను పరిశీలించారు. జిలుగ పూత దశలో ఉందికాబట్టి జిలుగ పంటను దున్నివేసుకుంటే పొలానికి పచ్చిరొట్టె ఎరువుగా ఉపయోగపడుతుందని ఆయన రైతులకు సూచించారు. ఈఖరీఫ్ సీజన్‌లో వేసుకోవాల్సినపంటలు వాటికి తగిన సూచనలు చేయడం జరిగింది. రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులోఉంచామన్నారు. రైతు భరోసా మ్యాగజైన్‌లను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ సిబ్బంది రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల శక్తి అమోఘమైంది....

– ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు ఉద్యమం తప్పదు ప్యాప్టో సంఘం

నంద్యాల టెక్కె, ఆగష్టు 19, ప్రభాతవార్తః రాష్ట్రంలో విద్యావ్యవస్థ అధ్వాసస్థితికి చేరుకున్నదని ప్రభుత్వం వ్యవహరించే పోకడల మూలంగా పేద విద్యార్థులకు విద్యను అందకుండా పోతుందని ప్యాప్టో సంఘం నాయకులు విమర్శించారు. ఉపాధ్యాయుల శక్తి అమోఘమైందని వారిని తక్కువ అంచనా వేయవద్దంటూ నాయకులుపేర్కొన్నారు. గత మూడు నెలలుగా 10 వేల మంది ఉపాధ్యాయులకు జీతాలు లేవు. ఎలా బ్రతకాలి అంటూ జిల్లా డిఇఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రప్యాప్టో ఇచ్చిన అదేశాల మేరకు శనివారం జిల్లా విద్యాశాఖాధికారా ్యలయం ఎదుట ధర్నా నిరసన చేపట్టారు. ప్యాప్టో జిల్లా జనరల్ సెక్రెటరీ మేకల సుబ్బన్న, డిప్యూటి సెక్రెటరీ శివయ్య, వర ప్రసాద్, నగిరి శ్రీనివాసులు, ఎస్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు సహాధ్యక్షులు గోపాలకృష్ణ, చంద్రశేఖర్, రవికుమార్, శ్రీనివాసులు, నరసింహారవు, రాజ్‌కుమార్, నౌమాన్ బాష, జానీ బాష, జమాల్, వెంకటేశ్వర్‌రెడ్డిలతో పాటు వందల మంది ఉపాధ్యాయులు ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ నెలలో బదిలీలు, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు తక్షణమే జీతాలు చెలించాలని, పని సర్ధుబాటు ప్రక్రియ నిలుపుదలచేయాలని, ప్రాధమిక పాఠశాల విద్యను నాశనం చేస్తున్న ప్రభుత్వ ఉత్తర్వులు జిఓ117ను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాట పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం, ఏపిటీఎఫ్, ఎస్టీయు, యూటిఎఫ్, పిఇటి, పిడి అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

ఉప ఎన్నికల్లో రెండు వార్డులను కైవసం చేసుకున్న వైసీపీ

బేతంచెర్ల,ఆగస్టు19,ప్రభాతవార్త: మండలంలోని రహిమాన్‌పురం, ఎంపెండేకల్ గ్రామ పంచాయతీల్లో ఒక్కొక్క వార్డు చొప్పున జరిగిన ఉప ఎన్నికల్లో వైసీపీ మద్దతుదారులు విజయకేతనం ఎగురవేశారు. శనివారం ఉదయం ప్రారంభమైన పోలింగ్ ముగిసే సమయానికి రహిమాన్‌పురం 82, ఎంపెండేకల్ 83శాతం ఓట్లు పోలయ్యాయి. ఇందులో రహిమాన్ పురంలోని 6వ వార్డుకు టీడీపీ మద్దతుదారుడిగా నిలిచిన పూలమద్దిలేటికి 20 ఓట్లు రాగా, వైసీపీ మద్దతుదారుడు బి.ప్రసాద్‌కు 78ఓట్లు వచ్చాయి. రెండు చెల్లని ఓట్లుగా అధికారులు ప్రకటించారు. దీంతో వైసీపీ అభ్యర్థికి ఏకంగా 58ఓట్ల మెజార్టీ వచ్చింది. ఎంపెండేకల్ టీడీపీ మద్దతుదారుడు పల్లె శివకుమార్‌రెడ్డికి 60ఓట్లు రాగా వైసీపీ మద్దతుదారుడు మిట్ట గోపాల్‌రెడ్డికి 104ఓట్లు వచ్చాయి. రెండు చెల్లని ఓట్లుగా అధికారులు ప్రకటించారు. దీంతో మిట్ట గోపాల్‌రెడ్డి 44ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఎట్టకేలకు రెండు వార్డులు అధిక మెజార్టీతోనే అధికార పార్టీ కైవసం చేసుకోవడంతో వైసీపీ శ్రేణులు బేతంచెర్ల పట్టణం నందు విజయోత్సవాలను నిర్వహించుకున్నారు. విజేతలకు పలువురు నాయకులు అభినందనలు తెలియజేశారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగకుండా నోడల్ అధికారి ఎంపిడివో వెంగన్న, సిఐ ప్రీతమ్‌రెడ్డి, డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు.

వాహనాల తనిఖీ - రూ.3.18లక్షల జరిమానా

బేతంచెర్ల,ఆగస్టు19,ప్రభాతవార్త: పట్టణంలోని వివిధ కూడళ్లల్లో శనివారం వాహనాలను తనిఖీచేసి ధృవపత్రాలు సరిగాలేని వాహనాలకు రూ.3.18లక్షల జరిమానా విధించినట్లు డోన్ ఎంవిఐ క్రాంతికుమార్ తెలిపారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సుకు రూ.1.05లక్షల జరిమానాతోపాటు ఇన్నోవా కారుకు రూ.88వేలు ట్యాక్స్, ట్రాక్టర్, ఇతర వాహనాల ధృవపత్రాలను పరిశీలించి సక్రమంగాలేని వాటి పై జరిమానా విధించి సీజ్‌చేసి బేతంచెర్ల పోలీస్‌స్టేషన్‌లో స్వాధీనం చేసినట్లు ఆయన తెలిపారు.

క్షయవ్యాధి నిర్మూలనలో సేవభారతి సేవలు - మున్సిపల్ చైర్మన్

ఆత్మకూరు ఆగష్టు19,ప్రభాతవార్త: ప్రజల ఆరోగ్య అవసరాలకు దృష్టిలో ఉంచుకోని క్షయవ్యాది నిర్మూలనలో సేవభారతి అందిస్తున్న సేవలు మరవలేనివి అని ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుప్ ఆసియా పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ప్రాధామిక ఆరోగ్య కేంద్రంలో సేవా భారతి, ఆశ్విని హాస్పటల్ కర్నూలు వారి సహకారంతో అందిస్తున్న మొబైల్ ఎక్స్‌రే శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే భారతి సంస్థలు ముందుండడం హర్శించదగ విషయమని గుర్తు చేశారు. క్షయవ్యాది నిర్మూలనలో గల పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. వైద్యాధికారి బెంజురియన్ పరీక్షలు నిర్వహించి క్షయవ్యాధి గ్రస్తులకు మందులు పంపిణి చేయడం జరిగిందన్నారు. మరి కొంత మందికి చాతి ఎక్స్‌రే తియించి అనుమానితులకు మెరుగైన వైద్యసేవలు అందించే విదంగా క్షయ వ్యాది నిర్ధారణ అనంతరం ఉచితంగా చిక్సిత అందిస్తూ ప్రతినెల రూ.500లు రోగి బ్యాంకు ఖాతాలో 6నెలల పాటు పోషకాహార నిమిత్తం ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు టిబి యూనిట్ సూపర్‌వైజర్‌లు చెరుకు రవికుమార్, కేపి మస్తాన్నయ్య, ల్యాబ్ టెక్నిషియన్ బాబు, హెల్త్ సూపర్‌వైజర్ సౌజన్యరాణి, ఆర్‌డిటి సిబ్బంది, హెల్త్ అసిస్టేంట్‌లు ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చిత్రంలో అందాని దాచి ఉంచడమే పోటోగ్రాఫి

ఆత్మకూరు ఆగష్టు19,ప్రభాతవార్త: సమాజంలో తరతరాలుగా ముఖ చిత్రాన్ని అందాని దాచి ఉంచడమే పోటోగ్రాఫి అని ఆత్మకూరు పోటోగ్రాఫి యూనియన్ అధ్యక్షులు శివగౌడ్, ఉపాధ్యాక్షులు అశ్వక్‌అలిలు తెలిపారు. శనివారం పట్టణంలోని 184వ ప్రపంచ పోటోగ్రాఫి దినోత్సవం సందర్భంగా పోటోగ్రాఫి పితామహుడు లూయిస్ డ్యాగురే చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటోగ్రాఫిలో అందరిని దాచి ఉంచిన చిత్రంగా నిలచి ప్రపంచానికే చాటి చేపే విదంగా ప్రోటోగ్రాఫి వ్యవస్థ పనిచేసిందని గుర్తు చేశారు. ప్రోటోగ్రాఫరులకు సంవత్సరానికి ఒకసారి వచ్చే పండుగ అని గుర్తు చేశారు. ఒక పోటో వంద మాటలకు సమాదనం అని తెలియజేశారు. పోటోగ్రాఫిలతో ప్రపంచంలో జరుగుతున్న ఎన్నో అందాలను తిలకించే విదంగా ప్రోటోగ్రాపి ప్రజల ముంగిట నిలచిందని తెలిపారు అసోసియేషన్ నాయకులు సెక్రటరి మదు, చంద్రశేఖర్, ఇస్మాయిల , ధర్మ, మౌలాలి, నాగరాజు, నారాయణ, రవి, నజీర్, యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వార్డుమెంబర్‌గా ఓబులేసు గెలుపు

చాగలమర్రి,ఆగస్టు19,ప్రభాతవార్త: మండలంలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో జరిగిన 5వ వార్డు ఉప ఎన్నికలో సర్పంచ్ సర్పంచ్ నేట్ల మహేశ్వరి వర్గానికి చెందిన ఆవుల ఓబులేసు 59 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. స్థానిక వార్డులో మొత్తం 77ఓట్లు ఉండగా 62 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 60ఓట్లు ఓబులేసుకురాగా ఉపసర్పంచ్ సుబ్బలక్ష్మమ్మ వర్గానికి చెందిన అభ్యర్థి స్వర్ణలతకు ఒక ఓటు మాత్రమే వచ్చింది. మరో ఓటు నోటాకు పడింది. దీంతో ఓబులేసు 59ఓట్ల మెజార్టీతో విజయం సాధించడం జరిగిందని రిటర్నింగ్ అధికారి రామచం ద్రయ్య తెలిపారు. విజయం సాధించిన అభ్యర్థికి ఎన్నికల అధికారులు డిక్లరేషన్ ధృవపత్రాలను అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రమణయ్య బందోబస్తు ఏర్పాటు చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా వార్డు ఉప ఎన్నికల్లో టిడిపి ప్రభంజనం

నంద్యాల సిటి, ఆగష్టు 19, ప్రభాతవార్తః పంచాయితీ వార్డు ఉప ఎన్నికల్లో టిడిపి అత్యధిక స్థానాల్లో విజయదుందుబి మోగించడం ప్రజల్లో వచ్చిన మార్పుకు సంకేతమని నంద్యాల పట్టణ టిడిపి నాయకుడు సుధాకర్ తెలిపారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరులసమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి కర్నూలు జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వార్డుమెంబర్లకు పోటీని ఎన్నికల అధికారులు నిర్వహించడం జరిగిందన్నారు. అధికార వైకాపా నాయకులు ప్రజలను ఎన్నికరకాలుగా మభ్యపెట్టినప్పటికి టిడిపి అభ్యర్థులకే ఓట్లు వేసి గెలిపించారని తెలిపారు. దీంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి విజయం ఖరారు అయినట్లు తెలుస్తోందన్నారు. అంతేకాక గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడ పట్టభద్రులు భారీగా ఓటింగ్‌లో పాల్గొని టిడిపి అభ్యర్థులకు పట్టం కట్టిన సంగతి తెలిసిందే అన్నారు. ఇప్పుడుగ్రామీణ ప్రాంతాల్లో జరిగిన ఈ వార్డు ఎన్నికల్లో కూడ గ్రామాల్లో ఉన్న టిడిపికి కంచుకోటగా ఉందనడానికి నిదర్శనమన్నారు. నంద్యాల పట్టణంలో ప్రతి కార్యకర్త కూడ కష్టపడి పనిచేసి టిడిపి గెలవడానికి కృషిచేయాలన్నారు.

కెజిబివి కూలర్ ఏర్పాటు

వెలుగోడు,ఆగష్టు 19,ప్రభాతవార్త: ఆశా ఛారిటి వారి సహకారంతో చైతన్య కళాభారతి నంద్యాల వారి ఆధ్వర్యంలో వెలుగోడు కెజిబివి నందు రూ. లక్ష 50వేల విలువైన ఫిల్టర్ వాటర్ కూలర్‌ను ఏర్పాటు చేశారు. సంస్థ చైర్మన్ భాస్కర్‌రావు, సర్పంచ్ వేల్పుల జైపాల్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు తప్పని సరి

కొత్తపల్లి,ఆగష్టు 19,ప్రభాతవార్త: పొలంలో వేసిన ప్రతి పంటను రైతు తప్పని సరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి మహేష్ తెలిపారు. శనివారం మండలంలోని నందికుంట గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏఓ మాట్లాడుతు పంట వేసిన ప్రతి రైతు పంట నమోదు చేయించడం ద్వారా పంట నష్టపరిహారం, పంటభీమా, సున్నావడ్డీ పథకం లాంటివి వర్తిస్తాయన్నారు. అనంతరం ఆయన రైతులకు అధిక పురుగుల మందులు వాడడం వలన అది మానవ శరీరంపై పురుగుల మందు ప్రభావం మనుషులపై చూపుతుందన్నారు. విత్తన శుద్ధి వలన కలిగే లాభాలను వివరించారు. విత్తనం మొలక శాతం పరీక్ష మరియు బృంద విన్యాసంలో భాగంగా రైన్ క్లాప్స్ వంటి విన్యాసాలు రైతులతో చేయించారు. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో మొక్కజొన్న వేసుకున్న రైతాంగానికి బెట్ట పరిస్థితిల్లో పంటను కాపాడుకోవడానికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారి శివకృష్ణనాయక్, రైతులు పాల్గొన్నారు.

ప్రత్తిపంట క్షేత్ర సంధర్శన

నందికొట్కూరు,ఆగష్టు 19,ప్రభాతవార్త: మండల పరిధిలోని నందికొట్కూరు, దామగట్ల గ్రామంలోని ప్రత్తి పంటలో నంద్యాల జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్తలు డా.ఎస్.సరళమ్మ, డా.ఎ.రామ కృష్ణరావు, డి.ఆర్.సి.వ్యవసాయశాఖ అధికారి ప్రభావతమ్మ క్షత్ర సంధర్శన చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రస్తుతం రసం పీల్చు పురుగులు (పచ్చదోమ, తామర పురుగులు)మరియు మెగ్నీషియం దాతు లోపాలు ఆశించి నష్టం కలుగ చేస్తున్నట్లుగా గుర్తించడం జరిగింది. రసం పీల్చు పురుగుల నివారణకు గాను వేప నూనె 10000పిపిఎం:2.మి.లీ. నీటికి కలిపి పిచికారీ చేయాలని, ఎకరానికి 10 నుంచి20 పసుపు, నీలిరంగు జిగురు అట్టలను పొలంలో పెట్టాలని, అవసరాన్ని బట్టి రసాయన పురుగు మందులైన ఇమిడాక్లోప్రిడ్ 0.4మి.లీ లేదా ఎసిటామిప్రిడ్ 0.2గ్రా.లీ లేదా దయోమిథాక్జమ్ 0.2గ్రా/లీ కలిపి పిచికారి చేయాలన్నారు. మెగ్నిషియం దాతు లోప నివారణకు 10గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ లీటరు నీటికి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకొవాలని రైతులకు సూచించారు. గులాబీ రంగు పురుగు నివారణకు గాను లింగాకర్షక బట్టలు ఎకరానికి 20 చొప్పున పెట్టుకోవాలని శాస్త్రవేత్తలు రైతులకు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి.కె. వి.ఏ.దాసు, మౌనిక, హేమలత, రైతులు పాల్గొన్నారు.

సచివాలయాల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి

ఆదోని రూరల్,ఆగస్టు 19,ప్రభాతవార్త : జిల్లాలో గ్రామ/వార్డు సచివాలయాల్లో వివిధ కేటగిర

అకుమల్ల లో బోనీకొట్టిన తెలుగు దేశం

కోవెలకుంట్ల,ఆగస్టు 19,ప్రభాతవార్త : జిల్లా వ్యాప్తంగా జరిగిన వార్డు సర్పంచు ఎన్నికల్లో అకుమల్లల్లో తెలుగు దేశం బలపచిన అభ్యర్థి వార్డు మెంబరుగా విజయం సాదించి బోనీకొట్టింది. సంజామల మండలంలోని అకుమల్ల గ్రామ పంచాయితీలో 10వారుకు ఉప ఎన్నికకు సంబందించి శనివారము పోలింగు నిర్వహించారు. అనంతరము మద్యహ్నాము ఓట్ల లెక్కింపు ప్రారంబించారు. ఇందులో తెలుగు దేశం బలపచిన అభ్యర్థి శ్రీరాముల లతకు 94ఓట్లుగా అలాగే ప్రత్యర్థికి 89ఓట్లు రావడము జరిగింది. అలాగే ఇతరులకు 6ఓట్లు రావడము జరిగిందని అర్ఓ చెప్పారు. దీనితో శ్రీరాముల లత 5ఓట్ల మెజార్టి సాదించినట్లు అయన చెప్పారు. అనంతరము అమెకు డిక్లరేషన్ ఫారం అంద చేశారు.

బొమ్మిరెడ్డిపల్లిలో తెదేపా మద్దతుదారుడు గెలుపు

--వార్డు సభ్యుడిగా కోదండపాణి 12 ఓట్లతో విజయం..

వెల్దుర్తి,ఆగస్టు19,ప్రభాతవార్త : వెల్దుర్తి మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలోని 3వ వార్డుకు శనివారం జరిగిన ఉప ఎన్నికలో తెదేపా మద్దతుదారుడు కోదండపాణి 12 ఓట్ల మెజారిటీతో వార్డుసభ్యుడిగా విజయం సాధించాడు. ఆ గ్రామంలోని వార్డుకు మొత్తం 122 ఓట్లు పోల్ కాగా వాటిలో వైకాపా మద్దతు దారురాలు ఎల్లమ్మకు 53 ఓట్లు రాగా తెదేపా మద్దతుదారుడు కోదండపాణికి 65 ఓట్లు వచ్చాయి. నోటాకు 4 ఓట్లు పడ్డాయి. ఎన్నికల అధికారిగా ఉన్న రమేష్ కోదండపాణికి డిక్లరేషన్ పత్రాలను అందించారు. ఈ విజయంతో తెదేపా గ్రామంలో తన పట్టు సాధించుకున్నట్లయ్యింది. తెదేపా జిల్లా నాయకులు సుబ్బరాయుడు, రామాంజనేయులు, లక్ష్మీరెడ్డిని గెలుపొందిన కోదండపాణి కలిసి సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా ఎంపిడిఓ శ్రీనివాసరావు ఏర్పాట్లు చేశారు. ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిఐ యుగంధర్ ఆధ్వర్యంలో ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి, పోలీస్‌సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు.

మినరల్ వాటర్ ప్లాంట్‌ను పున: ప్రారంభించిన సర్పంచ్

గడివేముల, ఆగస్టు19, ప్రభాతవార్త ; మండలంలోని గడిగరేవుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ సంవత్సరం నుంచి రిపేరీలో ఉండడంతో ప్రధానోపాధ్యాయులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన సర్పంచ్ బి.ఎస్.రామ్మోహన్‌రెడ్డి తన సొంత నిధులతో దాదాపు రూ.50 వేలు ఖర్చు చేసి మినరల్ వాటర్ ప్లాంట్‌ను రిపేరీ చేయించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాఠశాల హెచ్ఎం జె.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ బి.ఎస్.రామ్మోహన్‌రెడ్డి పాఠశాలలో నెలకొన్న సమస్య పరిష్కారానికి, అభివృద్ధికి నిరంతరం కృషష చేస్తున్నారన్నారు. అడిగిన వెంటనే తన సొంత నిధులతో మినరల్ వాటర్ ప్లాంటును బాగు చేయించాడన్నారు. పాఠశాల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ బి.ఎస్.రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తనవంతు సాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోదాప్రసాద్, విద్యా కమిటీ చైర్మన్ వి.శ్రీనివాసులు, ఉపాధ్యాయులు దస్తగిరమ్మ, నగిరి శ్రీనివాసులు, కోమలమ్మ, పుష్పకుమారి, కవిత, చంద్రావతి, మల్లికార్జున, మారెన్న, ప్రతాపరెడ్డి, శ్రీరాములు, బాలసా స్వామి తదితరులు పాల్గొన్నారు.

పవర్‌లిఫ్టింగ్‌లో లీడర్ మోడల్‌స్కూల్ విద్యార్థికి బంగారు పతకం

నంద్యాల రూరల్, ఆగష్టు 19, ప్రభాతవార్తః నంద్యాలపట్టణంలోని లీడర్స్ మోడల్‌స్కూల్ విద్యార్థి ఏ మధుతేజ పవర్ లిఫ్టింగ్‌పోటీలలో బంగారు పతకం సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ జె రవిప్రకాష్ జి తెలిపారు. ఈసందర ్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ ఈనెల 16న జరిగిన వైజాగ్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పవర్‌లిఫ్టింగ్ మరియు బెంచ్‌ప్రెస్ పోటీలలో తమ విద్యార్థి ఏ మధుతేజ పవర్ లిఫ్టింగ్ సబ్‌జూనియర్స్ 75 కేజిల పోటీలలో బంగారు పతకం, మరియు బెంచ్‌ప్రెస్‌పోటీలలలో కాంస్యపతకం సాధించారనితెలిపారు. తమ పాఠశాల విద్యార్థి మధుతేజ గతంలో కూడ జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్, బెంచ్‌ప్రెస్ పోటీలలో మొదటిస్థానంలో నిలిచారన్నారు. మధుతేజను పాఠశాల ప్రిన్సిపాల్ దీపాఅలి, ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

గుండెపోటుతో మరణించిన పిచ్చల పుల్లారెడ్డి

ఉయ్యలవాడ, ఆగష్టు 19, ప్రభాతవార్తః మండల పరధిలోని బొడెమ్మనూరు గ్రామనికి చెందిన పిచ్చల పుల్లారెడ్డి గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ బిజెపి ఇంచార్జీ భూమా కిషోర్‌రెడ్డి బొడెమ్మనూరు గ్రామానికి చేరుకొని పుల్లారెడ్డి పార్థివదేహానికి నివాళ్లు అర్పించి వారికి ఆత్మకు శాంతిచేకూరాలని, వారి కుటుంబ సభ్యులక సానుభూతి తెలిపారు. ఈయన వెంట బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఉప ఎన్నికలు

హొళగుంద,ఆగస్టు 19,ప్రభాతవార్త : మండల పరిధిలోని చిన్నహ్యాట,ఎండి హళ్లి గ్రామ పంచాయతీల్లో వార్డుమెంబర్లకు జరిగిన ఉప ఎన్నికలు శనివారం ప్రశాంతంగా ముగిసినట్లు ఎంపిడిఓ రాధమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని చిన్నహ్యాట పంచాయతీకి సంబంధించిన బిజి హళ్లి గ్రామంలో 9వ వార్డు,ఎండి హళ్లి గ్రామంలో 3వ వార్డుకు ఉప ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో వైకాపా,తెదేపా తరుపు అభ్యర్థులు చెరొక స్థానం గెలిచినట్లు తెలిపారు. చిన్నహ్యాట పంచాయతీ బిజి హళ్లి గ్రామంలో 9వ వార్డుకు 196మంది ఓటర్లు ఉండగా 148మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారి మనోహర్ తెలిపారు. బిజి హళ్లిలో టిడిపి అభ్యర్థి సిహెచ్ మంగమ్మకు 75ఓట్లు రాగా,వైకాపా అభ్యర్థి హెచ్ ఈరమ్మకు 66ఓట్లు రావడంతో తెదేపా అభ్యర్థి మంగమ్మ 9ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు తెలిపారు. గెలుపొందిన అభ్యర్థికి ఎన్నికల పత్రాన్ని అందచేసినట్లు తెలిపారు. అలాగే ఎండి హళ్లి గ్రామంలో 3వ వార్డులో 121మంది ఓటర్లు ఉండగా 82ఓట్లు పోలైనట్లు తెలిపారు. ఇందులో వైసిపి అభ్యర్థి గోపాలమ్మకు 48ఓట్లు రాగా,తెదేపా అభ్యర్థి మరియమ్మకు 32ఓట్లు పోలయ్యాయి. 16ఓట్ల మెజార్టీతో వైకాపా అభ్యర్థి గోపాలమ్మ గెలుపొందినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఎస్ఐ శ్రీనివాసులు ఆద్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కౌలుట్ల చెన్నకేశవ స్వామి సన్నిధిలో మారుమోగిన నారాయణ మంత్రం

దేవనకొండ,ఆగస్టు 19,ప్రభాతవార్త : మండలంలో కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ నందు వెలసిన శ్రీ లక్ష్మీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు నారాయణ మంత్రం మారుమోగింది. శ్రావణమాసం మొదటి శనివారం సందర్భంగా కౌలుట్ల చెన్నకేశవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ పూజల్లో ఆలయ చైర్మన్ ఆర్ హనుమంతరెడ్డి, మధుసూదనరెడ్డి, అంజలి, పూజారులు రాజశేఖర్‌స్వామి, భక్తులు పాల్గొన్నారు. రెండో శనివారం పల్లకి సేవ, మూడో శనివారం గరుడ వాహన సేవ, నాల్గో శనివారం గజవాహన సేవ ఉటుందని ఆలయ చైర్మన్ హనుమంతరెడ్డి తెలిపారు.

గుంతకంద్యాలలో తెదేపా మహిళ నేత ప్రచారం

వెలుగోడు, ఆగష్టు 19,ప్రభాతవార్త : మండల పరిధిలోని గుంతకంద్యాల గ్రామంలో తెలుగుదేశంపార్టీ నేతలు, ప్రచార కార్యదర్శి మహనంది గంగాదేవి, వెంకటలక్షమ్మ, నూర్జహ, సరోజమ్మ శనివారం ప్రచారం నిర్వహించారు తెలుగుదేశంపార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాల వివరాలను మహిళలకు వివరించారు. వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ పాలనతో సామాన్యులు జీవించలేని పరిస్థితి ఏర్పడందని వివరించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీకి పట్టం కట్టిరాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవడం మన అందరి బాద్యత అని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు అన్నారపు శేషిరెడ్డి, అబ్దుల్ కలాం, ఖలీల్లాఖాన్, అమీర్‌హంజా, హిదయత్ అలిఖాన్, మోమిన్ రసూల్, అబ్దుల్లాఉరం భాష, హుస్సేన్‌బాష, గుంతకద్యాల నాయకులు శ్రీను, గాళ్ల శివన్న, శంకర్ రమణ గౌడు తదితరులు పాల్గొన్నారు.

పై పాలెంలో వైకాపా... అలగనూరులో టీడీపీ

మిడుతూరు, ఆగస్టు19, ప్రభాతవార్త ; మండలంలోని పైపాలెం గ్రామంలో 5వ వార్డు, అలగనూరు గ్రామంలో 10వ వార్డు మెంబర్‌కు జరిగిన ఉప ఎన్నికల్లో వైకాపా, టీడీపీ చెందిన మద్దతుదారులు గెలుపొందారు. పైపాలెం వార్డు మెంబర్లు 78 ఓట్లు, పోలింగ్ జరగగా టీడీపీ మద్దతుదారులైన పిక్కిలి లక్ష్మిదేవికి 35 ఓట్లు, ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మనన్‌బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, గ్రామ సర్పంచ్ రామచంద్రుడు, ఉప సర్పంచ్ రామకృష్ణ మద్దతుదారుడైన బాలసుబ్బన్నకు 43 ఓట్లు పోలయ్యాయి. వైకాపా మద్దతుదారుడు 8 ఓట్ల మెజార్టీతో గెలుపొందాడు. అదేవిధంగా అలగనూరు గ్రామంలో 103 ఓట్లు పోలవగా, 10వ వార్డుకు జరిగిన ఉప ఎన్నికల్లో వైకాపా మద్దతుదారుడు తాటిపాటి సుధాకర్‌కు 21 ఓట్లు రాగా, టీడీపీ మద్దతుదారుడు పోలగల్లు శేషమ్మకు 78 ఓట్లు వచ్చాయి. ఇందులో టీడీపీ మద్దతుదారుడు 57 ఓట్ల మెజార్టీతో విజయం సాధించినట్లు అధికారులు తెలిపారు. ఇలా ఉండగా మిడుతూరు మండలంలో జరిగిన ఐదు వార్డు ఉప ఎన్నికల్లో మిడుతూరులో వైకాపామద్దతుదారుడు, వీపనగండ్లలో వైకాపా మద్దతుదారుడు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, పైపాలెం గ్రామంలో టీడీపీతో జరిగిన పోటీలో వైకాపా మద్దతుదారుడు విజయం సాధించాడు. అలాగే జలకనూరులో టీడీపీ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, అలగనూరు గ్రామంలో టీడీపీ మద్దతుదారుడు అధికార పార్టీపై విజయం

విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్‌పై ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఫిర్యాదు -ఆర్జేడి కమిషనరుకు నివేదిక

నంద్యాల విద్య, ఆగష్టు 19, ప్రభాతవార్తః విద్యాశాఖలో వింత వింత అనుభవాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారులు ఉపాధ్యాయులపై అనాలోచిత నిర్ణయాలు తీసుకోవడం కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ప్రసిడెంట్ తేనె సాయిబాబా, రాష్ట్ర జాయింట్ డైరెక్టరుపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈఫిర్యాదు మేరకు జాయింట్ డైరెక్టరుపై ఉమ్మడి కర్నూలుజిల్లా డిఇఓగా 2009లో విధులు నిర్వహిస్తున్నప్పుడు దాదాపు 40 అలిగెషన్స్ ఉన్నాయని వన్‌మ్యాన్ కమిటీ వేశారని పేర్కొన్నారు. అతనిపై చీఫ్ సెక్రెటరీకి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఆ ఫిర్యాదులో భాగంగా కడప అర్జేడి వెంకటకృష్ణారెడ్డి రాష్ట్ర కమిషనరుకు తేనె సాయిబాబా చేసిన అలిగేషన్ మేరకు ఓ ఉత్తర్వును ఆర్‌సినం.1573/ఔ2/2023 మేరకు జారీచేసినట్లు తెలిపారు. దీనిపై కమిషనరు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచిచూడాల్సి ఉంది.

52-బసాపురం వార్డు మెంబర్ ఏకగ్రీవం

52-బసాపురం(మంత్రాలయం),ఆగస్టు 19,ప్రభాతవార్త: మండల పరిధిలోని 52-బసాపురం గ్రామంలోని వార్డు మెంబర్ ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారిణి ప్రభావతి శనివారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు గ్రామానికి చెందిన 3వ వార్డు సభ్యురాలు కమ్మరి సుజాత అనారోగ్యంతో మృతి చెందింది. వార్డు మెంబర్ ఎన్నికకు నోటిఫికేషన్ వెలువడడంతో ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు గ్రామానికి చెందిన కమ్మరి లక్ష్మి నామినేషన్ దాఖలు చేసింది. అయితే ఈ ఎన్నికకు మిగతా వారు ఎవరు కూడా నామినేషన్ వేయకపోవడంతో లక్ష్మి వార్డు సభ్యురాలుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. కమ్మరి లక్ష్మికి ఆర్ఓ ప్రభావతి దృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి, సర్పంచ్ రాఘవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల కాపరికి ఆర్థిక సహాయం

దేవనకొండ,ఆగస్టు 19,ప్రభాతవార్త : మండల పరిధిలోని పల్లెదొడ్డి గ్రామానికి చెందిన వడ్డే లింగన్న గొర్రెలు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో 32గొర్రెలు మృతిచెందడం జరిగింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల నష్టపోయిన గొర్రెల కాపరి లింగన్నకు వైసిపి నాయకుడు ఉద్దే చంద్రన్న రూ.10వేలు ఆర్థిక సహాయం అందచేశారు. అలాగే ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం వచ్చేలా చూస్తానని గొర్రెల కాపరికి భరోసా ఇచ్చారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించండి

హాలహర్వి,ఆగస్టు 19,ప్రభాతవార్త : గ్రామాల్లోని ప్రజలకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని ఈఓపిఆర్‌డి మల్లికార్జున పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మనం మన పరిశుభ్రతపై పంచాయతీ కార్యదరు ్శలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపై, ఇళ్ల ముందు మురికినీరు నిల్వలు లేకుండ నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మురుగునీరు నిల్వలున్న ప్రాంతాలను సిబ్బంది విధిగా గుర్తించి ఆయా కాలనీలో బ్లీచింగ్ పౌడర్ చల్లి పారిశుద్ధ్యం మెరుగు పరచాలని ఆదేశించారు. అంనతరం గ్రామాల్లో పర్యటించి చేతుల పరిశుభ్రత, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, శివ, ఈరన్న తదితరులున్నారు.

వార్డు మెంబర్ ఎన్నికల్లో వైసిపి క్లీన్‌స్వీప్

:-సంబరాలు చేసుకున్న వైసిపి శ్రేణులు

పెద్దకడబూరు,ఆగస్టు 19,ప్రభాతవార్త: మండల పరిధిలోని కల్లుకు ంట,గంగులపాడు గ్రామాల్లో వార్డు మెంబర్లకు జరిగిన ఉప ఎన్నికల్లో రెండు స్థానాలకురెండు స్థానాలు అధికార వైసిపి మద్దతుదారులు విజయం సాధించి క్లీన్‌స్వీప్ చేశారు. గంగులపాడు గ్రామంలో ఉత్కంఠభరితంగా జరిగిన పోలింగ్‌లో వైసిపి మద్దతుదారు ముంతాజ్ టిడిపి మద్దతుదారు కురువ లక్ష్మిపై కేవలం ఒక్కఓటు తేడాతో విజయం సాధించారు. అలాగే కల్లుకుంటలో జరిగిన వార్డు మెంబర్ ఎన్నికల్లో వైసిపి మద్దతుదారు సుజాత, మాణిక్యమ్మ, రాణెమ్మలపై 22 ఓట్లతో గెలిచారు. దీంతో వైసిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వెంకప్పస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, సోమన్న, కల్లుకుంట నాయకులు సత్య, నరసింహులు, విజయ్‌కుమార్, లక్ష్మణ్ణ తదితరులు పాల్గొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఎస్ఐ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉల్చాల గ్రామంలో ప్రశాంతంగా వార్డుమెంబర్ ఎన్నిక

కర్నూలు రూరల్,ఆగస్టు 19,ప్రభాతవార్త : మండల పరిధిలోని ఉల్చాల గ్రామంలో 11వ వార్డుకు శనివారం జరిగిన వార్డుమెంబర్ ఎన్నిక ప్రశాంతంగా జరిగినట్లు ఎన్నికల అధికారి వినోద్‌కుమార్ తెలిపారు. గ్రామంలో 11వ వార్డు మెంబర్ రాజోలి మాధవరెడ్డి మరణించడంతో ఆ వార్డుమెంబర్ స్థానం ఖాళీగా ఉండేది ఖాళీగా ఉన్న 11వార్డుకు ఎన్నికలు నిర్వహించగా రాజోలి రాధమ్మ 110ఓట్ల మెజార్టీతో టిడిపి బలపరిచిన అభ్యర్థి బోయ నాగరాజుపై గెలుపొందారు. వార్డులో మొత్తం 418ఓట్లు ఉండగా 281మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. ఉదయం 8గంటలకు ఓటింగ్ ప్రారంభమై మద్యాహ్నం 1.30గంటలకు ముగిసిందన్నారు. గెలుపొందిన వైసిపి అభ్యర్థి రాజోలి రాధమ్మకు ఎన్నికల అధికారి వినోద్‌కుమార్ గెలుపొందిన పత్రాన్ని అందచేశారు. గెలుపొందిన రాజమ్మను కర్నూలు మండల మాజీ ఉపాధ్యక్షుడు డి వాసు, ఉల్చాల సర్పంచ్ విద్యాసాగర్, నాయకులు, కార్యకర్తలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

'బెలుం వార్డు ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి గెలుపు'

బెలుం(కొలిమిగుండ్ల), ఆగష్టు 19, ప్రభాతవార్త : మండలంలోని బెలుం గ్రామంలో శనివారం 4వ వార్డుకు జరిగిన ఉప ఎన్నికల్లో వైసీపీ పార్టీ బలపరిచిన అభ్యర్థి కొండా మహేశ్వరి విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. వైసీపీ, టిడిపి నాయకులు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రచారం నిర్వహించడంతో, పోలింగ్ కేంద్రాన్ని ఎస్ఐ రమేష్‌రెడ్డి ప్రత్యేకంగా పర్యవేక్షించారు. వార్డులో మొత్తం 243ఓట్లు వుండగా, 199మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగంచుకున్నారు. వైసీపీ బలపరిచిన అభ్యర్థి కొండా మహేశ్వరికి 105ఓట్లు వచ్చాయి. టిడిపి నాయకులు బలపరిచిన రాములమ్మకు 86ఓట్లు రావడంతో మహేశ్వరి 19ఓట్ల తేడాతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. దీంతో వైసీపీ నాయకులు సంతోషంలో మునిగిపోయారు.

వార్డుమెంబర్‌గా గెలిచిన సగినేల ఉశేనయ్య

నందికొట్కూరు,ఆగష్టు 19,ప్రభాతవార్త: మండల పరిధిలోని నాగటూరు గ్రామంలో 8వ వార్డు మెంబర్‌గా వైకాపా బలపరిచిన సగినేల ఉశేనయ్య 53 ఓట్లతో విజయం సాధించారు. శనివారం హోరాహోరిగా జరిగిన పోలింగులో వైకాపా 211 ఓట్లకు గాను 194 ఓట్లు పోలయ్యాయి. దీంట్లో 1 నోటాకు, 2 చెల్లని ఓట్లు వేశారు. గెలిచిన అభ్యర్థి సగినేల ఉశేనయ్యకు ఎన్నికల అధికారి షేక్షావలి డిక్లరేషన్ ఫాంను అందజేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఎన్.వి.రమణ పర్యవేక్షణలో గట్టి భంధోబస్తు నిర్వహించారు.

మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్న యువతను రక్షించేది ఎవరు..

:- చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్న అధికార పార్టీ నాయకులు, అధికారులు

:- పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బోయ ఇంచార్జ్ క్రాంతినాయుడు

పత్తికొండ,ఆగస్టు 19,ప్రభాతవార్త : మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్న యువతను రక్షించేది ఎవరు..అధికార పార్టీ నాయకులు, అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బోయ ఇంచార్జ్ క్రాంతినాయుడు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని మనకందరికి తెలిసిన విషయమే ఎటువంటి అభివృద్ధికి నోచుకోని పత్తికొండ నియోజకవర్గంలో నేడు యువత చెడు అలవాట్లకు బానిసలై వారి భవిష్యత్తును నాశనం చేసుకుని పరిస్థితి ఏర్పడిందన్నారు. 18నుండి 40సం॥లలోపు యువత దాదాపు 90వేల మంది నియోజకవర్గం ఉన్నారని నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతున్న వారు ఇప్పుడు మత్తు పదార్థాలకు బానిసలు అయ్యే పరిస్థితి ఏర్పడిందని, స్థానికంగా అక్రమ మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయన్నారు. అలాగే డాబాలలో, పాన్ సెంటర్లలో, కూల్‌డ్రింక్ షాపులలో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని ఈ మద్యకాలంలో గంజాయి మొదలగు మత్తు పదార్థాలు ఎక్కువయ్యాయని మట్కా జూదం కూడా ఎక్కువై యువత వారి భవిష్యత్తును కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఆర్డీఓ, డిఎస్‌పి లాంటి డివిజన్ స్థాయి అధికారులు, కార్యాలయాలు ఉండి ఇలాంటి పరిస్థితులు నియోజకవర్గంలో నెలకొంటే యువతకు రక్షణ ఏది..ఎవరిది భాద్యత..?సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకునే వారు యువత బాగోగులు కూడా ఆలోచన చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో వీటిపై సమావేశాలు, అవగాహన సదస్సులు నిర్వహించి ప్రత్యక్ష ఉద్యమాలు చేపడతామన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

అవుకు,ఆగస్టు19,ప్రభాతవార్త: పట్టణంలోని ఎస్‌బీఐ బ్యాంకు నందు బండికారి బాలకృష్ణ మాతృమూర్తి బండికారి రంగమ్మ(70) మరణించిన సంగతి తెలుసుకున్న అవుకు బలిజ సంఘం పెద్దలు ఆమె భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం బలిజ సంఘం పెద్దలు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బలిజ సంఘం ప్రెసిడెంట్ కంపిలి నారాయణ, గౌరవాధ్యక్షులు మామిళ్ల సుబ్బన్న, ట్రెజరర్ జక్క మధు, కాపు సంక్షేమసేన నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు గుర్రాల రామాంజనేయులు, ఉమ్మడి కర్నూలు జిల్లా సైనికదళం కన్వీనర్ గాజుల కృష్ణకుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ జయరాముడు, కునిగిరి హరిప్రతాప్, వార్డుమెంబర్స్ మునిమడుగు రంగడు, బుగ్గ రామచంద్రుడు, దాసరి వెంకటేష్, గొడుగు శివ, మిద్దె కరుణాకర్, బుగ్గ నాగార్జున, మునిమడుగు రమేష్, నగిరి చంద్ర, బుజ్జి, కంపిలి విక్కీ, దాసరి వెంకటేశ్వర్లు మరియు బలిజ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులను పట్టించుకోని అధికారులు

పత్తికొండ,ఆగస్టు19,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్ది వాటిల్లో అన్ని సదుపాయాలు కల్పించేందుకు చేపడుతున్న రెండవ దశ నాడు-నేడు పనులు పత్తికొండ మండలంలో కొన్ని పాఠశాలల్లో నిలిచిపోయినప్పటికి సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదు. జిల్లా ఉన్నతాధికారులు కూడా నాడు-నేడు పనుల పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధికారుల తీరు పై మండిపడుతున్నారు. స్థానిక ఎంఈవోలు నాడు-నేడు పనుల పై ఉన్నతాధికారులకు రిపోర్టు పంపడం పై నిర్లక్ష ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నాడు నేడు పనుల పై ఆయా పాఠశాలల హెచ్ఎంతో ఎంఈవోలు సమీక్షలు నిర్వహించడం తప్ప పనులు పూర్తి చేయడంలో ఏమాత్రం శ్రద్ధ చూపడంలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు విజిట్‌కు వచ్చినప్పుడు తూతూ మంత్రంగా మీటింగ్‌లు జరుపుకుంటున్నారని ఎక్కడ వేసిన పనులు అక్కడే నిలిచిపోయాయని పలువురు విమర్శిస్తున్నారు. మీటింగ్‌ల పేరుతో ఉపాధ్యాయులను, హెచ్ఎంలతో కాలయాపన చేయిస్తున్నారన్నారు. తరగతి గదులు రిపేరి చేయించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకునిరాకపోవడంతో తరగతి గదుల్లో విద్యార్థులకు పాఠ్యంశాల బోధన కుంటుపడే విధంగా ఉన్నాయని పలువురు విమర్శిస్తున్నారు. నాడు నేడు పనులు వేగంగా జరగాలని ప్రభుత్వం చెబుతుంటే అధికారుల నిర్లక్ష్యం వల్ల పనులు ఎక్కడవిఅక్కడే నిలిచిపోయాయన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలల్లో నిలిచిపోయిన నాడునేడు పనులను త్వరిగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకోవాలని విద్యార్థులు, విద్యార్థిసంఘాల నాయకులు కోరుతున్నారు.

వైసిపి నాయకులకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి.. గురురాజా దేశాయ్

ఎమ్మిగనూరు , ఆగష్టు 19 ప్రభాతవార్త: ప్రస్తుత పరిస్థితుల్లో వర్షాలు లేక పెట్టుబడులకు డబ్బులు లేక రైతులు నగలు తాకట్టు పెట్టి అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్న రైతన్నలకు సాగునీరు పోలాలకు అందచేస్తామని ఆశచూపి డబ్బులు వసూలుకు పాల్పడుతున్న వైసిపి నాయకులను, వారికి సహకరిస్త

సందిగ్ధదంలో వరి రైతు

నంద్యాల, ఆగష్టు 19, ప్రభాతవార్తః ఖరీఫ్‌లో నంద్యాల డివిజన్‌లో వరిపంట సాగుచేసిన రైతులు సందిగ్ధద పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. సాగునీరు పంట పూర్తి అయ్యేవరకు వస్తుందా లేదా అన్నమీమాంసలో పడ్డారు. ప్రజాప్రతినిధులు ఒక్కొక్కసారి ఒక్కొరకంగా మాట్లాడడమే ఇందుకుకారణం. ప్రస్తుతం కెసికెనాల్, తెలుగుగంగ ప్రధాన కాల్వకు విడుదల చేస్తున్న సాగునీరు. అంతంతమాత్రంగానే ఉండడంతో చివరి ఆయకట్టుకు సాగునీరు అందక వరిపంట ఎండిపోయే పరిస్థితి నెలకొంది. వివరాల్లోకి వెళ్లితే నంద్యాల డివిజన్‌లో బండిఆత్మకూరు, మహానంది, వెలుగోడు, బనగానపల్లె, గడివేముల, పాణ్యం, నంద్యాల మండలాల్లో రైతులు సుమారు 80 వేల ఎకరాల్లో ఇప్పటికే వరినాట్లు వేశారు. ప్రస్తుతం వస్తున్న సాగునీరును చూసి రైతులు ఇంకా ఎక్కువగా వరినాట్లు వేయడానికి సంసిద్ధం అవుతున్నారు. ఈపరిస్థితుల్లో సాగునీరు విడుదలపై అధికారులు ఒకమాట,ప్రజాప్రతినిధులు మరోమాట చెబుతుండడంతో ఈపరిస్థితి ఏర్పడింది. శ్రీశైలం జలాశయంలో ఎగువ ప్రాంతాల నుంచి వరదనీరు రాకపోవడంతో ఈపరిస్థితి ఎదురయిందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం తెలుగుగంగ కెనాల్‌కు వెలుగోడు రిజర్వాయర్ ద్వారా కెసికెనాల్‌కు ముచ్చుమర్రి ఎత్తిపోతల పతకం ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు.ప్రసు్తతం వస్తున్న ఈనీరు ఇప్పటికే రైతాంగం సాగుచేసిన అరుతడి పంటలకు మాత్రమే వినియోగించుకోవాలని చెబుతున్నారు. ఈనీరు కూడ కేవలం ఒకవారం రోజులు మాత్రమే వస్తుందని తెలిపారు. దీంతో రైతులు వారంరోజులు మాత్రమే పంటకాల్వలకు సాగునీరు వస్తుందని తెలియయడంతో ఇప్పటికే సాగుచేసిన వరిపంటకునీరు పారించుకొని ఉపశమనం కొంతవరకైనా పొందాలని భావిస్తున్నారు. దీంతో ఎగువనున్న రైతులకు, దిగువనున్న రైతులకు పొలాల వద్ద ఘర్షణ వాతావరణం నెలకొంది.సాగునీరు విడుదల చేస్తున్నామని భారీగా వైకాపా నేతలు ప్రచారం రైతాంగానికి సాగునీరు విడుదల చేస్తున్నామని వైకాపా నేతలు భారీగా ప్రచారం చేసుకున్నారు. తమ ప్రజాప్రతినిధి ఐఏబి సమావేశంలో గట్టిగా అధికారులను నిలదీయడంతోనే సాగునీరు ప్రస్తుతం వస్తుందని చెప్పుకున్నారు. అంతటితో అగకుండా తమ ప్రజాప్రతినిధి అపరభగీరధుడని సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసుకున్నారు. అంతే కాక పంటకాల్వలకు గేట్లు ఎత్తెముందు కూడ రైతాంగం రావాలని ప్రచారం చేసుకున్నారు. దీంతో సాగునీరు వస్తుందన్నఆశతో తెలుగుగంగ, కెసికెనాల్ కింద రైతులు వరిపంట సాగుచేయడానికి అసక్తి చూపారు. తీరా ఇప్పుడు అరుతడి పంటలకు మాత్రమే వారం రోజుల పాటు సాగునీరు వస్తుందని అధికారులు చెప్పినమాటను తమ నేత తిరిగి చెప్పడంతో రైతులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శ్రీశైలం జలాశయంలో 854 అడుగులు దాటిన వెంటనే నీటిని వెలుగోడు రిజర్వాయర్‌కు మళ్లించి నిల్వచేసుకుంటే ఈపరిస్థితి ఏర్పడేది కాదని రైతులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం 864 అడుగులు దాటిన తరువాత కూడ నీటి విడుదల చేయకపోవడంతో టిడిపి నాయకులు చేసిన పోరాటం వల్లే వైకాపా నేతల్లో కొంతవరకు అలస్యంగా స్పందనవచ్చిందని రైతులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైకాపా ప్రభుత్వంలో ప్రజాప్రతినిధుల అసమర్థ పాలన వల్లే రైతులు ప్రస్తుతం గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నారని టిడిపి నాయకులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సిఐలు

నంద్యాల క్రైం, ఆగష్టు 19, ప్రభాతవార్తః కర్నూలు రేంజ్ డిఐజి సెంథిల్‌కుమార్ అదేశాల మేరకు పదోన్నతులు పొందిన సిఐలు మస్తాన్, సూర్యమౌలి శనివారం జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డిని పుష్పగుచ్చములతో మర్యాదపూర్వకంగా కలిశారు. మస్తాన్ కర్నూలు ఇంటలిజెన్సి విభాగం మరియు నంద్యాల ఇంటలిజెన్సి విభాగంలో ఎస్ఐలుగా బాధ్యతలు నిర్వహించారు. ఇటీవల సిఐలుగా డిఐజి ఉత్తర్వులు జారీచేశారు.

పగిడ్యాల మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సత్యంరెడ్డి అకస్మిక మృతి

– మాజీ ఎంఎల్‌ఏ గౌరు చరితారెడ్డి, గౌరు వెంకటరెడ్డి సంతాపం

పగిడ్యాల, ఆగస్టు 19, ప్రభాతవార్త : పగిడ్యాల మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్, ప్రస్తుతం తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు పుల్యాల సత్యంరెడ్డి (60)అకస్మికంగాశనివారం పగిడ్యాలలోని ఆయన స్వగృహంలో అకస్మికంగా మృతి చెందారు. పాణ్యం మాజీ ఎంఎల్‌ఏ గౌరు చరితారెడ్డి, నంద్యాల జిల్లా తెలుగు దేశంపార్టీ మాజీ అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి, నంద్యాల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి సమీప బంధువు పుల్యాల సత్యం రెడ్డి కొంతకాలంలో అనారోగ్యంతో బాధపడుతున్న అయన శనివారం మృతి చెంద డంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.సమాచారం తెలియడంతో పగిడ్యాలలో విషాదచాయలు అలుముకున్నాయి. పాణ్యం మాజీ ఎంఎల్‌ఏ గౌరు చరితారెడ్డి, గౌరు వెంకటరెడ్డి పుల్యాల సత్యంరెడ్డి, బ్రాహ్మణకొట్కూరు మాజీ సింగిల్ విండో ప్రసిడెంట్ జయరామిరెడ్డి,ఖాతా రమేష్‌రెడ్డి, మండ్లెం మోహన్‌రెడ్డి, తరిగోపుల గిరీష్‌రెడ్డి, పెరుగు పురుషోత్తమరెడ్డి, మహేష్ నాయుడు గౌరు జనార్ధనరెడ్డి భౌతికాయం సందర్శించి పూలమాలవేసిన నివాళ్ళుఅర్పించారు. పుల్యాల సత్యంరెడ్డి సోదరుడు పుల్యాల రాజశేఖరెడ్డి కుటుంబసభ్యులను ఓదార్చారు. అయన మృతికి సంతాపంతోపాటు కుటుంబసభ్యులకు తమ ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఏ ఎక్కలదేవి ఐజయ్య, కుమారుడు ఎక్కలదేవి చంద్రమౌళి, ఓగిలి శ్రీనివాసులు, పగడం శేఖర్, అవుల శ్రీను, సిరిగౌడు, కుమ్మరి శివన్న, రాజకీయపార్టీలకు అతితంగా పాల్గొన్నారు. సత్యంరెడ్డి సోదరుడు పుల్యాల రాజశేఖరెడ్డి మాట్లాడుతూ బందువులు సుధూరప్రాంతాల్లో నుండి రావసి వున్నందున ఆదివారం దహనసంస్కారాలు నిర్వహిస్తున్నామనీ తెలిపారు.

మందడి వెంకటేశ్వరెడ్డికి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి

పగిడ్యాల, ఆగస్టు 19,ప్రభాతవార్త : పగిడ్యాల మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు మందడి వెంకటేశ్వరెడ్డి గుండెపోటుతో ఇటీవల మృతి చెందాడు. పగిడ్యాలలోని అయన స్వగృహంలో శనివారం ఆయన కుమారుడు మందడి తరుణ్‌రెడ్డి శ్రద్ధాంజలి కార్యాక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఎంఎల్‌ఏ లబ్బివెంకటస్వామి కీ.శే.మందడి వెంకటేశ్వరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. మందడి వెంకటేశ్వరెడ్డి మంచి సహృదయుడని అయనకున్న అనుబంధాన్ని తీపిజ్ఞాపకాలను మాజీ ఎంఎల్‌ఏ లబ్బి వెంకటస్వామి నెమరు వేసుకున్నారు. వైఎస్ఆర్‌సిపి యువజన నాయకులు ఎక్కలదేవి చంద్రమౌళి, బ్రాహ్మణకొట్కూరు సిగింల్‌విండో ప్రసిడెంట్ మద్దూరు సతీష్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు మద్దూరు హరిసర్వోత్తమరెడ్డి,సర్పంచ్ పెరుమాల శేషన్న, రాయపు రామచంద్రారెడ్డి, రాయపు వెంకట్రామిరెడ్డి, సుధాకరెడ్డి, రాయపు శివానందభారతీస్వామిజీ మద్దూరు మధుసూధనరెడ్డిబందు మిత్రులు, గ్రామస్తులు పాల్గొని కీ.శే. మందడి వెంకటేశ్వరెడ్డి చిత్రపటానికి పూలమాలువేసి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈనెల 25 వరకు నవోదయ దరఖాస్తు గడువు పెంపు -డిఇఓ

నంద్యాల విద్య, ఆగష్టు 19, ప్రభాతవార్తః నవోదయ పాఠశాలల్లో 6వత రగతిలో 2024-25 సంవత్సరంలో చేరేందుకు నిర్వహించే ప్రవేశపరీక్షకు ధరఖాస్తులను ఈనెల 25వ తేది వరకు పొడిగించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి తెలిపారు. వివరాల మేరకు కేంద్ర పరిధిలో వున్న నవోదయ పాఠశాలలో ప్రవేశపరీక్ష 2024 జనవరి 20వ తేదిన నిర్వహిస్తారని అందుకు ధరఖాస్తుచేసుకోవడానికి 2023-24 సంవత్సరంలో 5వ తరగతి చదువుతున్న అర్హత గల విద్యార్థిని విద్యార్థులు ఈనెల 25 వరకు ధరఖాస్తు చేసుకోవచ్చు.జిల్లాలోని ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు ప్రతే్యక చొరవ తీసకొని ఎటువంటి రుసుం లేకుండా నవోదయ వెబ్‌సైట్ నందు రిజిస్ట్రేషన్ చేయించాలని ఆయన అదేశించారు.

మీరు అశీర్వదించి పంపిస్తే మీ బిడ్డలకు బంగారు భవిషత్తు చూపిస్తాం : బిసి

కలుగొట్ట(కోవెలకుంట్ల),ఆగస్టు 19,ప్రభాతవార్త : మీ చల్లని దీవెలనతో అశీర్వదిస్తే తెలుగు దేశం పార్టి అదికారములోకి వస్తే మీ బిడ్డలకు బంగారు భవిషత్తు చూపిస్తామని మాజీ యంయల్ఎ బిసి జనార్దనరెడ్డి అన్నారు.భవిషత్తు భరోసా కార్యక్రమంలో బాగంగా కోవెలకుంట్ల మండలంలోని కలుగొట్ల గ్రామంలోఅర్జున్‌రెడ్డి వెంట రాగా రెండవ రోజులు ఇంటింటి తిరుగుతూ వారికి రాబోవు ఎన్నికలోతెలుగు దేశం పార్టి ఏమి చేయ్యబోతుందో వివరిస్తు ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా మీరు ఒక చాన్సు ముఖ్యమంత్రిని చూస్తున్నారు. అయన ఏమి చేస్తున్నాడో మీకే తెలుస్తున్నది.నవరత్నాల పేరుతో నిత్యము నవ మోసాలు చేస్తున్నాడని అరోపించారు.ముఖ్యంగా ప్రత్యేక హోదా తెస్తానని కేంద్రము మెడలు వంచుతాని ఎన్నో ప్రగల్పాలు పలికాడు కాని వారి మెడలు కాదు ఈయన వంగి వారికి గులాం చేస్తున్నాడు. అలాగే రైతులకు అది,ఇది చేస్తున్నామని ఎన్నో మాయ మాటలు చెప్పారు. ఏ ఒక్క రైతు రాష్ట్రంలో సంతోషము లేదన్నారు. అలాగే అమ్మవడి అన్నాడు ఎక్కడ ఇస్తున్నాడో మీకే తెలియాలి.గతంలో రూ 5 కే అన్నక్యాటిన్‌ద్వారా అన్నము పెట్టిస్తే దానిని మూత వేయించాడు. అలాగే కరెంటు చార్జిలు 7 సార్లు పెంచి గిన్నీసు బుక్కులో ఎక్కాడని చెప్పారు. రాష్ట్రంలోకి ఇంత వరకు ఒక పరిశ్రమయిన వచ్చిందా?మీరు చెప్పండి.,అందుకే మీ చల్లనీ దీవెనలు మాకు ఉంటే అదికారులోకి వచ్చిన వెంటనే మీరేఉ ఏడాదికి 3సిలెండర్లు ఉచితంగాఇ అలాగే అర్టిసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణము, మీ బిడ్డలకు ఉద్యోగాలు వచ్చే విదముగా పరిశ్రమలు తెస్తామని ఉద్యోగము వచ్చే వరకు నెలకు రూ 3000నిరుద్యోగ బృతి ఇవ్వడము జరుగుతుందని చెప్పారు. అలాగే తల్లి వందనము పేరుతో మీ ఖాతాల్లో రూ 15000జమ చేస్తామని చెప్పారు. మీరుంతా నవమోసాలు చేస్తున్న వైసిపికి బుద్ధి చెప్పాలని అయన కోరారు.

వైసీపీకే పట్టం కట్టిన ఓటర్లు....

- బదినేహాల్‌లో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

- పగడ్బంబీగా నిర్వహించిన బై ఎలక్షన్‌లు

కౌతాళం, ఆగస్టు19, ప్రభాతవార్త ; మండలంలోని బదినేహాల్ గ్రామంలో సరఎంచ్ ఉప ఎన్నికలు వైసీపీ అభ్యర్థికి మాల పెద్ద నరసప్ప మంచం గుర్తుకే ఓటు వేసి గెలిపించారు. వివరాల్లోకి వెళితే... బదినేహాల్ గ్రామంలో 3177 ఓట్లు ఉండగా అందులో 2128 ఓటర్ల పోలింగ్ వేశరు. ఇందులో పురుషులు 1067, మహిళలు 1061 ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకన్నారు. మధ్యాహ్నం కౌంటింగ్‌లో భాగంగా వైసీపీ మంచం గుర్తుకు 387 మెజార్టీతో గ్రామ ప్రజలు గెలిపించారు. వైసీపీ అభ్యర్థికి 1186 ఓట్లు రాగా, టీడీపీ అభ్యర్థికి 799 ఓట్లు పోల్ అయ్యాయి. బదినేహాల్ గ్రామంలో పంచాయతీ ఎన్నికల ఓటింగ్ శనిఆరం కట్టుదిట్టమైన ఏర్పాట్లను నిర్వహించారు. ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో డీయస్పీ సీతారామ్, ఐదు మంది ఎస్ఐలు, 63 మంది పోలీసు సిబ్బంది మూడు చెక్‌పోస్టులు, ముందస్తుగా బందోబస్తు నిర్వహించారు. ఉప ఎన్నికలను అధికార, ప్రతిపక్ష పార్టీలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. వైసీపీ నాయకులు, నకేష్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు నాయుల నాడి ఎలాంటిదో అందరికీ తెలుసునని చెప్పారు. వైసీపీ బలపరిచిన అభ్యర్థికే పట్టం కట్టారన్నారు. ఎన్నికల నిర్వహణ అధికారిగా సుబ్బరాజు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ యోగేశ్వర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం రిటర్నింగ్ అధికారి స్టేజ్-2 జనార్దన్ నుంచి ఎన్నికల ఫలితాల ధ్రువీకరణ పత్రాలను మాల పెద్ద నరసప్పకు అందజేశారు. వైసీపీ నాయకులు బి.రవీందర్‌రెడ్డి, కో-ఆప్షన్ మాబుసాబ్, లక్ష్మికాంతరెడ్డి పాల్గొన్నారు. అలాగే రౌడూరులో 6వ వార్డుకు ఎన్నికలు జరగగా వైసీపీ అభ్యర్థి విజయం సాధించాడు.

రెవిన్యూ అంశాలపై నిర్ధేశించిన లక్ష్యాన్ని చేధించండి

నంద్యాల, ఆగష్టు 19, ప్రభాతవార్తః ప్రభుత్వం నిర్ధేశించిన రెవిన్యూ అంశాలను కాలపరిమితిలోపు పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో అంకితభావంతో పనిచేయాలని జాయింట్ కలెక్టరు తాటిమాకుల రాహుల్‌కుమార్‌రెడ్డి అన్ని మండలాల తహశీల్దార్‌లను అదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి 340సి, 167కె భూములకు సంబంధించి భూ సేకరణ పూర్తి అయి పెండింగ్‌లో ఉన్న క్లైయిమ్‌ను క్షుణ్ణంగా పరిశీలించి ఈనెల 24లోపు నివేధికలు అందించాలని సూచించారు. భూ వివాదాలను పరిష్కరించడమే సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యమన్నారు. వివాదాలు లేని భూ రికార్డుల రూపకల్పనకు రాష్ట్రప్రభుత్వం అధునిక పరిజ్ఞానంతో సర్వేపనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. అన్ని మండలాల్లో పెండింగ్‌లో వున్న ఓటర్ల జాబితాలను పరిశీలించాలన్నారు. ఫారం-6, 7, 8 సంబంధించి పెండింగ్‌లో ఉన్న దాదాపు 5170 ధరఖాస్తులను వేగవంతంగా విచారించి ఓటర్ల జాబితాలో నమోదు చేయాలన్నారు. అన్ని మండలాల్లో పెండింగ్‌లో ఉన్న మ్యూటేషన్ ధరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్‌ఏలోకి వెళ్లకుండా నిర్ణిత గడువులోగ పరిష్కరించాలన్నారు. సమావేశంలో డిఆర్వో పుల్లయ్య, స్పెషల్ డిప్యూటి కలెక్టరు కామేశ్వర్‌రావు, వెంకటశివ, ఆర్డీఓలు, తహశీల్దార్‌లు, సెక్షన్ సూపరింటెండెంట్‌లు తదతరులు పాల్గొన్నారు.

శ్రీ చౌడేశ్వరిదేవికి రూ.2.08లక్షల విలువచేసే బంగారుకాసుల ఆభరణం వితరణ

బనగానపల్లెరూరల్, ఆగస్టు19,ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి శనివారం హైదరాబాద్ నగరానికి చెందిన చౌడం చిన్నరామయ్య,వెంకలక్ష్మమ్మ అనే భక్తులు రూ.2.08లక్షలు విలువచేసే బంగారుకాసుల ఆభరణాన్ని ఆలయ ఈవో విఎల్ఎన్ రామానుజన్‌కు విరాళంగా అందజేశారు.ఈ మేరకు ఆలయ ఈవో రామానుజన్ చిన్నరామయ్య కుటుంబ సభ్యుల పై అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన కోరుకున్నారు.అనంతరం ఆలయంలోని వేదపండితులు దాత కుటుంబ సభ్యులకు అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహింపజేసి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసి వేద ఆశీర్వచనాలు పలికారు.

శ్రీ చైతన్య స్కూల్ బస్ సీజ్

- రూ.1.05లక్షల జరిమానా

బేతంచెర్ల,ఆగస్టు19,ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన బస్సును డోన్ ఎంవీఐ క్రాంతికుమార్ శనివారం సీజ్ చేసి రూ.1.05లక్షల జరిమానా విధించినట్లు తెలిపారు.కర్నాటక నుంచి టూరిస్ట్ బస్సుగా తెచ్చి విద్యా సంస్థకు వినియోగించుకునేందుకు తగిన అనుమతులు లేకుండా స్కూల్ బస్సుగా మార్చి రోడ్ పర్మిట్ లేకుండా బస్సును తిప్పుతుండడంతో సీజ్ చేసి జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు.బస్సును బేతంచెర్ల పోలీస్‌స్టేషన్‌లో ఉంచినట్లు ఎంవీఐ తెలియజేశారు.

బాలికలు చదువుతో పాటు అన్నిరంగాల్లో రాణించాలి

శిరివెళ్ల, ఆగష్టు 19, ప్రభాతవార్తః మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యా వసతి నిలయాన్ని నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి శనివారం సందర్శించారు. సామాజిక సేవ సంస్థ అధ్వర్యంలో కస్తూరిబా గాంధీ పాఠశాలకు అత్యాధునిక ఇన్‌వర్టర్‌ను ఎస్పీ చేతులమీదుగా శనివారం పంపిణి చేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో మన చుట్టు ఏమి జరుగుతుందో తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. సైబర్‌నేరాలు, దిశా చట్టాలపై బాలికలు అవగాహన పెంచుకోవాలన్నారు. బాలికల చదువు సమాజానికి వెలుగువంటిందని తల్లిదండ్రులు కష్టపడుతూ తమ చిన్నారులను ఉన్నత చదువులు చదివించి ప్రయోజకులు కావాలన్న సదుద్దేశ్యంతో స్త్రీ, పురుష లింగబేదం లేకుండా బాలికలకు సైతం చదువులు చెప్పిస్తున్నారని తెలియజేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల విద్యాసంరక్షణపై సంక్షేమ పథకాలు,రక్షణ చట్టాలు ప్రవేశపెట్టిందని వివరించారు. పాఠశాలల్లో చదువుకుంటూ సెలవుల్లో ఇళ్ళకు వెళ్లిన వెంటనే సెల్‌ఫోన్‌కు ఎక్కువ సమయం కేటాయిస్తే చదివిన చదువులు మరిచిపోయి పరీక్ష ఫలితాల్లో అధికమార్కులు సాధించలేరన్నారు. ఒక మంచి విజ్ఞానానికి సెల్‌ఫోన్‌వాడుతూ ప్రపచంలో జరిగే విద్యాసమాచారాన్ని జనరల్ నాలెడ్జిని పెంచుకొని పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ సాధించాలన్నారు. ఈకార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటి ప్రతినిధులు దస్తగిరి, మారుతి, ఉపాధ్యాయునిలు తదితరులు పాల్గొన్నారు.

మద్దిలేటిస్వామికి రూ.5.61లక్షల ఆదాయం

బేతంచెర్ల,ఆగస్టు19,ప్రభాతవార్త: ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయానికి భక్తులు వివిధ రూపాల్లో చెల్లించిన మొక్కులు,విరాళాలు,లీజుల ద్వారా రూ.5,61,064ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి,చైర్మన్ బి.సీతారామ చంద్రుడులు,ధర్మకర్తలు తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారికి వివిధ రూపాల్లో మొక్కులు చెల్లించుకున్నారు.స్వామివారి ఆలయ అభివృద్ధి కోసం వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామానికి చెందిన చెన్నూరు చాకలి చిన్నమద్దిలేటి లక్ష రూపాయల విరాళాన్ని సమర్పించినట్లు ఈవో తెలిపారు.స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులు కోవిడ్-19 నిబంధనలు తప్పక పాటించాలని ఈవో కోరారు.

మార్కెట్‌యార్డు చైర్మన్‌గా భాధ్యతలు చేపట్టిన షేక్ రాహాత్

నందికొట్కూరు,ఆగష్టు 19,ప్రభాతవార్త: నందికొట్కూరు మార్కెట్‌యార్డు తొలి మహిళా చైర్మన్‌గా శ్రీమతి షేక్ రాహాత్ శనివారం పదవి భాధ్యతలు చేపట్టారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్‌మోహాన్‌రెడ్డి, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి నాపై నమ్మకంతో ఇచ్చిన ఈ పదవితో రైతులకు, మార్కెట్‌యార్డు అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని ఆమె తెలిపారు. అనంతరం డైరెక్టర్లు జగదీశ్వర్‌రెడ్డి,జలీల్, గఫార్,ఉస్మాన్, భాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి.మురళీకృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, వైకాపా నాయకులుఅబుబకర్, మన్సూర్, ఓంకార్‌రెడ్డి, ఉస్మాన్‌బేగ్, కౌన్సిలర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరం

-రావూస్ విద్యార్థికి పవర్ లిఫ్టింగ్‌లో గోల్డ్‌మెడల్

నంద్యాల విద్య, ఆగష్టు 19, ప్రభాతవార్తః నేటి విద్యావిధానంలో విద్యతో పాటు క్రీడలు కూడ ఎంతో అవసరమని క్రీడలత మానసిక ఉల్లాసంతో పాటు జ్ఞానం పెరుగుతుందని రావూస్ కళాశాలల డైరెక్టరు ఎ మోనిచంద్ర పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ సబ్‌జూనియర్ 65 పోటీలు వైజాగ్‌నందు నిర్వహించారు. ఈపోటీల్లో రావూస్ కళాశాల విద్యార్థి సుమన్ లిఫ్ట్ నందు గోల్డ్ మెండల్ మరియు బెంచ్ ప్రెస్ నందు సిల్వర్‌మెడల్ సాధించారు. ఈసందర్భంగా విద్యార్థిని అభినందిస్తు రావూస్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో పాటు క్రీడలను కూడ రాష్ట్రస్థాయి గోల్డ్‌మెడల్ సాధించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. క్రమశిక్షణతో కలిగిన విద్యతో పాటు అసక్తి కలిగిన క్రీడాకారలను వారికి ఇష్టమైన క్రీడల్లో ప్రతే్యక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.ఈనెల 25న జాతీయ స్థాయి పోటీలకు కూడ కళాశాల విద్యార్థులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సుమంత్‌కు శిక్షణ ఇచ్చిన గురువు పుల్లయ్యను అభినందిచారు. కార్య క్రమంలో ప్రిన్సిపాల్ రోడ్డ సుంకయ్య, ఫిజికల్ డైరెక్టర్లు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ చట్టరిత్యా నేరం -జడ్జి

నందికొట్కూరు,ఆగష్టు 19,ప్రభాతవార్త: విద్యార్థులు కళాశాలలో ర్యాగింగ్ చేయడం చట్టరిత్యా నేరం అని దీని వలన మీ భవిషత్ నాశనం అవుతుందని సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని తెలిపారు. శనివారం స్తానిక బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో జరిగిన విద్యార్థులకు చట్టాలపై అవగాహాన సదస్సుకు జడ్జి హాజరయ్యారు. ఈ సంధర్భంగా జడ్జి మాట్లాడుతు ర్యాగింగ్ వంటి వికృత చేస్టలతో మీ ఉజ్వల భవిషత్‌ను దూరం చేసుకుంటారని, అలా కాకుండ మంచిగా చదివి ఉత్తమ ఫలితాలతో ఉద్యోగాలు సాధించి మీ ఊరుకి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. గురువులను మీతోటి విద్యార్థులను గౌరివిస్తూ యాంటీ ర్యాగింగ్ కింద కేసులు నమోదు కాకుండా చదువు కోవాలన్నారు. మీ కంటు ఓ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని మీ తల్లిదండ్రులు పడ్డ కష్టాలు మీరు పడకుండా చదువులో మీ ప్రతిభను చాటుకొని ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు సాధించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రమేష్‌రెడ్డి, వి.ఎన్.సత్యనారాయణ, ప్రిన్సిపాల్ జాన్‌ఏలిషాబాబు, కోర్టు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదోనిలో ఘనంగా 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

ఆదోని,ఆగస్టు 19,ప్రభాతవార్త : ఆదోనిలో ఏపివిడబ్ల్యుఏ(ర.నెం 154/2017) అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని గాంధీపార్కులో ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు వై సాయిప్రసాద్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి గౌరవిచండం జరిగింది. తదనంతరం ప్రస్తుతం సమాజంలో ఫోటోగ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వినిపించి ప్రభుత్వం తరుపున సహాయ,సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదోని ఫోటోగ్రాఫర్ల సంఘం సభ్యులు కె ప్రసాద్,కె పురుషోత్తం ,శ్రీనివాసులు,విజయ్,మురళీ,భగీరథ, రాముడు,విశ్వనాథ్,చక్రవర్